ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుపథ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 11 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 82 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### యాత్రికుల బస్సుపై కాల్పులు పాక్

## ఉగ్రవాదుల పనే!



● 2లో

# రుణమాఫీకి విధివిధానాలు!

- -రూపొందించాలంటూ అధికారులకు సీఎం ఆదేశం
- -ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేసి తీరాల్సిందే
- -బ్యాంకుల నుంచి రైతుల వివరాలు సేకరించండి
- -నాలుగు రోజుల్లో ప్రతిపాదనలు పంపండి
- -వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి





**హైదరాబాద్, జూన్ 10 (అక్షరం న్యూస్):** రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో అన్నారు. ఇందుకు సంబంధించి వెంటనే విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. పంట రుణమాఫీ, ఇతర అంశాలపై వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సోమవారం సమీక్ష నిర్వహించారు. రైతు రుణమాఫీ పథకం అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలని, పూర్తి స్థాయిలో బ్యాంకర్ల నుంచి రైతుల వివరాలు సకరించి అర్హులను గుర్తించాలని సూచించారు. కటాఫ్ తేదీ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా, పీఏసీఎసల నుంచి పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలను కూడా అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసేందుకు పూర్తిస్థాయి వివరాలతోపాటు అవసరమైన అంచనా వ్యయాన్ని కూడా రూపొందించాలని, స్పష్టమైన ప్రణాళికతో ముందుకు

మిగతా 2లో..

### బాధ్యతలు స్వీకరించిన

# ప్రధాని మోడీ

- స్వాగతించిన కార్యాలయ సిబ్బంది
- పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం



### బిజెపిలో సంస్థాగత మార్పులకు

# రంగం సిద్ధం

- నడ్డా కేబినేట్‌లో చేరడంతో మారనున్న బిజెపి
- నితీశ్, బాబులను రెచ్చగొడుతున్న ఇండికూటమి
- మీడియాతో మంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,జూన్10: బీజేపీలో సంస్థాగతంగా కీలక మార్పులు జరగబోతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇంతకాలం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డాను మంత్రివర్గంలోకి తీసుకోవటంతో ఆయన స్థానంలో మరొకరిని తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాఖకూ కొత్త సారథి నియామకం జరగబోతుందన్నారు. మంత్రివర్గ ప్రమాణస్వీకారం పూర్తయిన నేపథ్యంలో పార్టీ సంస్థాగత మార్పులపై త్వరలోనే కసరత్తు చేసి కొత్తవారిని నియమిస్తారని స్పష్టం చేశారు. ఇండియా కూటమిది దివాళాకోరు రాజకీయమని విమర్శించారు. ప్రధాని ప్రమాణస్వీకారానికి ప్రతిపక్షం రాకపోవడం ఇదే మొదటిసారి అన్నారు. చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్‌ను ఇండియా కూటమి రెచ్చగొడు తుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికలకు ముందే

మిగతా 2లో..



# చురుకుగా నైరుతి రుతుపవనాలు

## పలు జిల్లాల్లో రానున్న రోజుల్లో వర్షాలు



మిగతా 2లో..

**హైదాబాద్,జూన్10(అక్షరం న్యూస్ ):** తెలంగాణలోని పలు ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఉత్తర అరేబియా సముద్రం, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయి. నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం, ఇస్లాంపూర్ వరకు విస్తరించనున్నాయి రుతుపవనాలు.నైరుతి రుతుపవనాల విస్తరణ నేపథ్యంలో తెలంగాణలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. ఇక రానున్న ఐదు రోజుల పాటు ఈ రాష్ట్రాల్లోఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే.. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నందున

### తెలంగాణకు

# కీలక శాఖలు!

- కేబినెట్ మంత్రి కిషన్‌రెడ్డికి బొగ్గు, గనుల శాఖ..
- హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్
- రాష్ట్రానికి మూడోసారి హోం
- రెండోసారి బొగ్గు శాఖ నిర్వహించేచాన్స్
- కేంద్ర మంత్రి అమిత్ షాతో ఈటల భేటీ



# నెలాఖరులోగా కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు?

- పూర్తయిన క్షేత్రస్థాయి అధ్యయనం
- ప్రభుత్వ ఆదేశాలు రాగానే పెంపు



### విద్యపై ఖర్చులోఎక్కువ భాగం

# టీచర్ల జీతాలకే

- త్వరలో విద్యాకమిషన్‌ను ఏర్పాటు చేస్తాం
- స్కూల్ సిలబస్ ఎప్పటికప్పుడు మారుస్తాం
- సింగిల్ టీచర్ స్కూళ్లను మూసివేయం
- పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



# బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూన్10: భారత ప్రధానిగా నరేంద్రమోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని సౌత్‌బ్లాక్‌లోని పీఎంఓ కార్యాలయంలో మూడో దఫా తన విధుల్ని మొదలుపెట్టేశారు. ఈ సందర్భంగా రైతులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం చేశారు. దీంతో 9.3 కోట్లమంది రైతులకు రూ.20వేల కోట్ల ఆర్థిక సహాయం అందుతుంది. మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం వారి సంక్షేమానికి సంబంధించినదే కావడం విశేషం. రాబోయే రోజుల్లో వ్యవసాయరంగానికి, కర్షకుల సంక్షేమంపై మా ప్రభుత్వం మరింత దృష్టి సారించనుందని సంతకం చేసిన తర్వాత మోదీ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఈరోజు మోదీ క్యాబినెట్ తొలి సమావేశం జరగనుంది. పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్మును అభ్యర్థించనుంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ జరగబోయే సమావేశాల ప్రారంభం రోజున రెండు సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఈ ప్రభుత్వ దార్శనికత, ప్రాధాన్యతలను పేర్కొంటారు. 2014, 2019 ఎన్నికల్లో విజయం తర్వాత రెండుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. తాజా ఎన్నికల్లో కూటమి విజయదుందుభితో వరసగా మూడోసారి పీఠమెక్కిన ఘనత సాధించారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత దేశంలో వరసగా మూడోసారి ప్రధాని అయిన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజా కేంద్ర సర్కార్ 71 మంది మంత్రులతో కొలువుదీరింది. అందులో 30 మంది క్యాబినెట్ మంత్రులుగా ఉన్నారు.భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోదీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని పార్లమెంట్ సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఆయన మూడోసారి తన విధుల్ని నిర్వర్తించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా పీఎంవోలోని ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. వారందరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం సాయంత్రం ఆయన మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. మోదీతో పాటు 71 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ క్రమంలో పీఎం కిసాన్ నిధి 17వ విడత నిధుల విడుదల దస్త్రంపై తొలి సంతకం చేశారు. దీంతో 9.30 కోట్ల మంది రైతులకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సాయం అందుతుంది. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. 'రాబోయే కాలంలో రైతులు, వ్యవసాయ రంగానికి మరింత కృషి చేస్తాం. మాది కిసాన్ కళ్యాణ్‌కు పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం.. అందువల్ల బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంతకం చేసిన మొదటి ఫైల్ రైతు సంక్షేమానికి సంబంధించినది కావడం సముచితం.' అని ప్రధాని పేర్కొన్నారు.

# బిజెపిలో సంస్థాగత మార్పులకు రంగం సిద్ధం

చంద్రబాబు, నితీష్‌తో పొత్తు పెట్టుకున్నామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాణానికి ముందు కొత్త కేబినెట్‌కు మోదీ దిశానిర్దేశర చేశారని.. మంత్రులు నడుచుకోవాల్సిన విధానంపై హితబోధ చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మోదీ కేబినెట్‌లో మరోసారి చోటు దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కేబినెట్ మంత్రిగా పనిచేశానని, ఇప్పుడు రెండోసారి కేంద్ర మంత్రిగా అవకాశం వచ్చిందని చెప్పారు. కేంద్ర క్యాబినెట్‌లో ఎలాంటి శాఖ ఇచ్చిన సమర్థవంతంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తనను ఎంపీగా గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి గతంలో కూడా ఎన్నో ప్రాజెక్టులు తీసుకొచ్చానన్నారు. కొందరు రాజకీయంగా తనను విభేదించి.. కామెంట్లు చేసే మూర్ఖులను అసలు పట్టించుకోనన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు టెక్స్టైల్ పార్కు, రైల్వే ప్రాజెక్టులు , కేంద్ర సంస్థలు తీసుకొచ్చానని కిషన్ రెడ్డి తెలిపారు.

## విద్యపై ఖర్చులోఎక్కువ భాగం

# టీచర్ల జీతాలకే

హైదరాబాద్, జూన్ 10 (అక్షరం న్యూస్)

విద్యపై ప్రభుత్వం పెట్టే ఖర్చులో ఎక్కువ మొత్తం టీచర్ల జీతాలకే వెళ్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఒక్కో విద్యార్థిపై ఏటా రూ.80 వేలు ఖర్చు చేస్తున్నామని, ఒక్కో టీచర్‌కు రూ.60 వేల నుంచి 80 వేల వరకు జీతాలిస్తున్నామని చెప్పారు. దీనిని తాము ఖర్చుగా భావించడం లేదని, విద్యపై పెట్టే పెట్టుబడి సమాజానికి మేలు చేస్తుందని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'ప్రభుత్వ బడి పిల్లలు- ప్రతిభ గల పిడుగులు' పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సర్కారు బడిలో చదివి పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రయివేట్ పాఠశాలలతో పోటీపడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించడం ప్రభుత్వానికి గర్వకారణమని, ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదని, వందేమాతరం ఫౌండేషన్ తమ బాధ్యతను గుర్తు చేసిందని అన్నారు. ఎంతోమంది గొప్ప గొప్ప నాయకులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారని చెప్పారు. ప్రధాని మోదీ, చంద్రబాబు, తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నామని చెప్పారు. ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల్లో 90% మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని వివరించారు.

విద్యాకమిషన్ ఏర్పాటు చేస్తాం

మారిన పరిస్థితులకు అనుగుణంగా సిలబస్‌ను మార్చేందుకు త్వరలోనే విద్యాకమిషన్‌ను ఏర్పాటు చేస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా కమిషన్ విద్యావ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం విద్య, వ్యవసాయాన్ని ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నదని, వ్యవసాయ కమిషన్‌ను సైతం త్వరలో ఏర్పాటుచేస్తామని తెలిపారు. గ్రామీణ పాఠశాలలపై నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేయబోమని స్పష్టంచేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మహిళాసంఘాలకు అప్పగిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాశ్‌రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కార్యదర్శి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు

# కీలక శాఖలు!

హైదరాబాద్, జూన్ 10 (అక్షరం న్యూస్):

కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణకు రెండు కీలక పదవులు దక్కాయి. కేంద్ర ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చే బొగ్గు, గనుల శాఖను కిషన్‌రెడ్డికి కేటాయిస్తూ ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయం తీసుకున్నారు. శాంతిభద్రతలను పరిరక్షించే హోంశాఖకు సహాయ మంత్రిగా బండి సంజయ్‌ని నియమించారు. కాగా, దేశ అభివృద్ధిలో బొగ్గు ఉత్పత్తి కీలకంగా మారడం, సింగరేణి వంటి సంస్థలు ఇక్కడే కొనసాగుతున్న నేపథ్యంలో కిషన్‌రెడ్డికి బొగ్గు గనుల శాఖను కేటాయించడం రాష్ట్రాభివృద్ధికి మరింత దోహదపడుతుందని బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శాఖను గతంలో దివంగత నేత దాసరి నారాయణరావు కూడా నిర్వహించారు. తొలుత 2004లో సహాయ మంత్రి హోదాలో ఈ శాఖను నిర్వహించగా, ఆ తర్వాత ఇండిపెండెంట్ మంత్రిగా వ్యవహరించారు. రాజ్యసభ సభ్యుడిగా ఆయన కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ప్రాంతం నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రిగా వ్యవహరించారు. తాజాగా కిషన్‌రెడ్డిని ఈ శాఖ వరించింది.

మోదీ 2.0 ప్రభుత్వంలో కిషన్‌రెడ్డి తొలుత హోంశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత ఆయనకు పర్యాటకం-సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కేబినెట్ హోదా కల్పించారు. ఇక తెలంగాణలో అధికార పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్న బీజేపీ అగ్రనాయకత్వం.. అందులో భాగంగానే బండి సంజయ్‌కి హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు అప్పగించిందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా సంజయ్ దూకుడుగా వ్యవహరించడం తెలిసిందే. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన పలు సందర్భాల్లో ఆయన పోలీసు నిర్బంధాలను ఎదుర్కొన్నారు. ఒకటి రెండు సందర్భాల్లో ఎస్పీ స్థాయి అధికారులు ఆయనపై చేయి కూడా చేసుకున్నారు.

అప్పట్లో ఈ ఘటనపై సంజయ్ లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేయగా.. సదరు అధికారి ప్రివిలేజ్ కమిటీ ముందు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో.. సంజయ్‌కి హోంశాఖ సహాయమంత్రి పదవిని కేటాయిస్తే.. రాష్ట్ర పోలీసులు మునుపటిలా ఆయన విషయంలో దురుసుగా ప్రవర్తించే అవకాశాలుండవని బీజేపీ సీనియర్ నేత ఒకరు 'ఆంధ్రజ్యోతి'తో వ్యాఖ్యానించారు. కాగా, గతంలో బీజేపీ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు 1999లో వాజపేయి కేబినెట్‌లో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి పదవిని చేపట్టారు. మోదీ 2.0లో కిషన్‌రెడ్డి కూడా తొలుత ఈ శాఖ మంత్రిగా పనిచేశారు. తాజాగా బండి సంజయ్‌కి దక్కడంతో గడచిన రెండున్నర దశాబ్దాల్లో తెలంగాణ వ్యక్తులకు ఈ శాఖ మూడోసారి దక్కినట్లయింది.

అమిత్ షాతో ఈటల భేటీ

మల్కాజిగిరి నుంచి ఎంపీగా ఎన్నికైన ఈటల రాజేందర్ సోమవారం ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ శాఖకు నూతన అధ్యక్షుడిగా ఈటల రాజేందర్‌ను నియమిస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన అమిత్ షాను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: బండి సంజయ్

ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నూటికి నూరుపాళ్లు నిలబెట్టుకుంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని, తన శాఖ ద్వారా రాష్ట్ర ప్రజలకు న్యాయం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు.

# అనర్హులకు పెన్షన్ల తొలగింపు

### రేషన్ కార్డుల్లోనూ కోత
### అప్పుడే కొత్త పెన్షన్లు, కార్డుల జారీ
### మంత్రి పొంగులేటి ప్రకటనతో అనర్హుల్లో గుబులు

ఖమ్మం,జూన్10: తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు ఇస్తుందని ప్రకటించినా, అనర్హులను గుర్తించి పెన్షన్లను, కార్డులను ఎత్తేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కొత్త రేషన్ కార్డుల జారీపై ఇదివరకే రాష్ట్ర మంత్రులు పలు సందర్భాలలో ప్రస్తావించారు. అర్హులైన లబ్దిదారులు పథకాల కోసం ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు చేసుకోవడం తెలిసిందే. ఈ సమయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. పరిశీలన చేసి లబ్దిదారులల్లో అనర్మల పింఛన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి వ్యాఖ్యలతో ఆసరా పెన్షన్ తొలగిస్తారని పెన్షన్ లబ్దిదారులు, ఇతర పథకాల లబ్దిదారుల్లో సైతం ఆందోళన మొదలైంది. ఆసరా పెన్షన్లపై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ర్హులైన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందుతాయని, ఇప్పటివరకూ కొనసాగుతున్న ఆసరా పెన్షన్లపై పరిశీలన చేస్తామన్నారు పొంగులేటి. ఎవరైనా పైరవీ చేసి ఆసరా పింఛన్ పొందుతున్నట్లు గుర్తిస్తే వారి పెన్షన్ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కొందరు పైరవీ చేసి పెన్షన్లు తెచ్చుకున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాంటి వారి పెన్షన్ల తొలగింపు కేవలం ఖమ్మం జిల్లాకు మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుందని మంత్రి చెప్పారు. పెన్షన్ల జారీలో పైరవీలు ఎలా సాధ్యం అవుతుంది, అనర్హులకు ఆసరా పింఛన్ ఎలా ఇస్తామని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తరువాత మంత్రి పొంగులేటి ఆసరా పెన్షన్లపై చేసిన వ్యాఖ్యలపై చర్చ జరుగుతోంది. పెన్షన్లలో కోతలు తప్పవు అని పొంగులేటి వ్యాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. మరోవైపు తమ పెన్షన్లు ఎక్కడ తొలగిస్తారేమోనని అవ్వా తాతల్లో ఆందోళన మొదలైంది. అయితే అనర్హుల పింఛన్లు మాత్రమే రద్దు అవుతాయని, వారికి సంక్షేమ పథకాలు సైతం నిలిచిపోతాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యల్ని బట్టి అర్థమవుతోంది. మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన వారికి మొదటి విడతలో ఇళ్ల నిర్మాణం మొదలవుతుందని శుభవార్త చెప్పారు. రెండో విడతలో ఇళ్ల పట్టాలతో కూడిన నిర్మాణం

పూర్తిచేసి అందిస్తామని పొంగులేటి తెలిపారు. తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తుందని స్పష్టం చేశారు

# సజావుగా ధాన్యం కొనుగోళ్లు

### గతం కన్నా మిన్నగా సేకరణ
### హరీష్ రావు పనీపాటలేక విమర్శలు
### మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్,జూన్10: ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ ప్రభుత్వం కొత్త రికార్డు సాధించిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. గతాన్ని మించి ధనా÷-యం కొనుగోళ్లు జరిగాయని అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావుకు పనీపాట లేలని.. అందుకే ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సొంత పార్టీలో ఉనికి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పరిస్థితి ఎందుకు ఇలా అయిందోనని హరీష్ తన మామని నిలదీయాలన్నారు. గాయిగాయి చేయడం హరీష్ మానుకోవాలని హితవు పలికారు÷శిడు(సోమవారం) అసెంబ్లీ మీడియా హాల్లో ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో లబ్ది కోసమే హరీష్ రాజీనామా డ్రామా చేశారని విమర్శలు చేశారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్‌కి లేదని చెప్పారు. పనికిమాలిన విషయాలు మానేసి లోక్‌సభ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయిన అంశంపై కేటీఆర్, హరీష్ చర్చించుకోవాలన్నారు. పదవి ఉండాలి, ప్రజల్లో సానుభూతి ఉండాలనే హరీష్ ఆరాటపపడుతున్నారని అన్నారు.తమ ప్రభుత్వంలో 69 లక్షల మంది రైతులకు రైతు బంధు ఇచ్చామని స్పష్టం చేశారు. తన మామ సీఎంగా ఉన్నప్పుడు రైతుబంధు ఎప్పుడు ఇచ్చారో హరీష్ చెప్పాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, కొండలు, గుట్టలకు రైతుబంధు ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. ఆగస్టు 15వ తేదీన మాజీ ఎమ్మెల్యే కావడానికి హరీష్ మానసికంగా సిద్ధంగా ఉండాలని ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు.

# రుణమాఫీకి విధివిధానాలు!

రావాలని ఆదేశించారు.

రుణమాఫీకి ఎన్ని నిధులు అవసరమవుతున్నాయో చూసుకొని ఆదాయ మార్గాలను అన్వేషించాలన్నారు. మూడు, నాలుగు రోజుల్లో ప్రతిపాదనలు పంపించాలని, కేబినెట్ ముందు పెట్టి చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి ఇతర అధికారులు పాల్గొన్నారు

నిధులు, పథకాల సాధనకు కృషి చేయాలి

తెలుగు రాష్ట్రాల కేంద్రమంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

ఏపీ, తెలంగాణల నుంచి కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుంచి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈమేరకు ఆయన సోమవారం తన 'ఎక్స్' ఖాతాలో ట్వీట్ చేశారు.

# చురుకుగా నైరుతి రుతుపవనాలు

రెండు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

దీంతో.. రుతుపవనాలు వేగంగా విస్తరించడం, ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణ ప్రభుత్వం పలు

జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. తెలంగాణలోని రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ నాగర్ కర్నూల్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల, హైదరాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉంది. ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా.. హైదరాబాద్‌లో మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో జీహెచ్ఎంసీని 040-21111111, 9001136675 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఇక ఏపీలో కూడా కొన్నిచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ.. రుతుపవనాల ప్రభావంతో రాయలసీమలో వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా రెండు రాష్ట్రాల్లోనూ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఇక తెలంగాణలో పగటిపూట 27 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ నమోద వుతుంది. ఏపీలో 27 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ నమోదవుతోంది. తెలంగాణలో సోమ, మంగళవారాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉంది.

# నెలాఖరులోగా కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు?

హైదరాబాద్, జూన్ 10 (అక్షరం న్యూస్): రాష్ట్రంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. భూముల విలువ సవరణపై ఇప్పటికే క్షేత్రస్థాయి అధ్యయనం పూర్తయిందని రిజిస్ట్రేషన్ శాఖ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, ఆదేశిస్తే వెంటనే పెంపుదల అమలు చేస్తామని చెబుతున్నారు. ఈ నెలాఖరులోగా ఆదేశాలు రావొచ్చని, దాదాపు 20-40 శాతం వరకు పెంపుదల ఉండొచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది మే 16న స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. శాఖ ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెంచాలని స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.18,500 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకోగా.. రూ.14,295 కోట్లు వచ్చింది. లక్ష్యంలో 77 శాతం మాత్రమే ఆదాయం రావడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు.

చాలా చోట్ల భూముల మారెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉన్నదని, కాబట్టి భూముల విలువ, స్టాంపు డ్యూటీని సవరించాలని ఆదేశించారు. ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి, వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లలో.. వేటికి ఎంత సవరించాలనేది శాస్త్రీయంగా నిర్ధారణ జరగాలని స్పష్టం చేశారు. ఈ మేరకు స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అధ్యయనం జరిపారు. మార్కెట్ విలువకు అనుగుణంగా ఏయే ప్రాంతాల్లో ఎంత మేర పెంచవచ్చో నివేదికలు సిద్ధం చేశారు. ఇతర రాష్ట్రాల్లో పరిస్థితి ఎలా ఉన్నదో అధ్యయనం చేసి రెవెన్యూ శాఖ మంత్రికి వివరాలు అందజేసినట్టు తెలిసింది. వీటిని పరిశీలించిన అనంతరం భూముల విలువను ఎంత మేర సవరించాలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నది.

పెంచిన ధరలతోనే.. బడ్జెట్ అంచనాలు?

ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌కు కసరత్తులు ప్రారంభించింది. శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో స్టాంపులు, రిజిస్ట్రేసన్ల శాఖలో పెంచబోయే ధరలకు అనుగుణంగానే అంచనాలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. గత ఆర్థిక సంవత్సరం రూ.18500 కోట్ల ఆదాయ లక్ష్యం కాగా.. ఈసారి రూ.20-21వేల కోట్ల మధ్యలో అంచనాలు ఉండొచ్చని చెబుతున్నారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల ద్వారా గతేడాదితో పోల్చితే కనీసం 40 శాతం అదనపు ఆదాయం సాధించేలా ప్రణాళికలు రూపొందించినట్టు తెలుస్తున్నది.

## యాత్రికుల బస్సుపై కాల్పులు పాక్

# ఉగ్రవాదుల పనే!

న్యూఢిల్లీ, జూన్ 10: జమ్మూ-కశ్మీర్‌లోని రియాసీ జిల్లా తెర్యాత్ వద్ద యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సుపై కాల్పులు జరిగిన సంఘటనలో పాకిస్థాన్ ఉగ్రవాదుల ప్రమేయం ఉందని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. కనీసం ముగ్గురు విదేశీ ఉగ్రవాదులు ఇందులో పాల్గొని ఉంటారని అంచనా వేస్తున్నారు.ఈ ప్రాంతంలో మూడు ఉగ్రవాద ముఠాలు పనిచేస్తున్నట్టు కూడా భావిస్తున్నారు. వైష్ణోదేవి దర్శనం నిమిత్తం వచ్చిన యాత్రికులు శివఖోడ్‌లో పూజలు ముగించుకొని ఆదివారం సాయంత్రం తెర్యాత్ గ్రామం వద్ద ఘాట్ రోడ్డు మీదుగా కాట్రా వెళ్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. తూటాలు డ్రైవర్‌కు తగలడంతో ఆయన నియంత్రణ కోల్పోయారు. దాంతో బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మరణించగా, 33 మంది గాయపడ్డారు.

## వైకాపా గెలుస్తుందని 30 కోట్ల వరకు బెట్టింగ్ కట్టలేక ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

నూజివీడు,జూన్10: సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా గెలుస్తుందని సుమారు రూ.30 కోట్ల పందెం వేసి తిరిగి చెల్లించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏలూరు జిల్లా నూజివీడు మండలం తూర్పుదిగవల్లిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన జగ్గవరపు వేణుగోపాలరెడ్డి (52) ఏడో వార్డు సభ్యుడు. భార్య సర్పంచి. వీరు వైకాపా మద్దతుదారులు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైకాపా గెలుస్తుందని వేణుగోపాలరెడ్డి వివిధ గ్రామాలకు చెందిన వారితో సుమారు రూ.30 కోట్ల వరకు పందెం వేశారు. ఈ నేపథ్యంలో ఓట్ల లెక్కింపు రోజు ఊరు విడిచి వెళ్లారు. పార్టీ ఘోరంగా ఓటమి చెందడంతో ఇంటికి తిరిగి రాలేదు. పందెం వేసిన వారు ఫోన్లు చేసినా స్పందించకపోవడం.. గ్రామంలో లేకపోవడంతో ఈ నెల 7న పందెం వేసినవారు ఆయన ఇంటికెళ్లి తలుపులు పగులగొట్టి ఏసీలు, సోఫాలు, మంచాలు తదితర వస్తువులు తీసుకెళ్లిపోయారు. ఈ క్రమంలో మరుసటిరోజు ఊళ్లోకి వచ్చిన ఆయన విషయం తెలిసి మనస్తాపానికి గురయ్యారు. ఆదివారం పొలం వద్ద పురుగు మందు తాగారు. మృతదేహం వద్ద ఓ లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత కొద్ది రోజులుగా తన భర్త మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్నట్లు మృతుడి భార్య విజయలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# చొప్పదండి వ్యవసాయ మార్కెట్ లో వింత జంతువు సంచారం

-అది పెద్ద పిల్లినా లేక చిరుత పులి నా లేక

-ఇంకా ఏదయినా జంతువా అని భయాందోళనలకు గురి అవుతున్న పట్టణ ప్రజలు



**చొప్పదండి /కరీంనగర్, జూన్ 10 (అక్షరం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ లో ఆదివారం రాత్రి ఒంటి గంటన్నర అనగా సోమవారం ఉదయం ఒంటి గంట ముప్పై నిముషాల సమయం లో ఏదో వింత జంతువు సంచరించినట్లు సీసీ కెమెరాలో దృశ్యాలను బట్టి తెలుస్తుంది.అయితే సిసీ కెమెరా లో కనబడ్డట్టు వ్యవసాయ మార్కెట్ లో కొద్ది సేపు అటూ, ఇటూ సంచరించి వెళ్ళిపోయిన జంతువు అసలు ఏది అయి ఉంటుంది. అసలు ఈ వింత జంతువును సీసీ కెమెరాలోని దృశ్యాలను పరిశీలించినట్లు అయితే చిరుత పులి గానో లేదా పెద్ద పిల్లి లాగానో, లేదా ఇంకా ఏదయినా వింత జంతువుగానో ఆగుపిస్తోంది.

ఏది ఏమైనప్పటికి ఈ యొక్క వింత జంతువు సంచరించినట్లు సీసీ కెమెరా దృశ్యాలు సోషల్ మీడియా లో, వాట్సాప్ లో రావటం తో పట్టణ ప్రజలు భయపడుతున్నారు. అసలు ఆ జంతువు ఏమిటి? అసలు అది ఎక్కడి నుంచి వచ్చింది అనే సందేహాలు ప్రజలకు తలెత్తు తున్నాయి.

అసలు చొప్పదండి చుట్టు పక్కల ఎక్కడా కూడా అటవీ ప్రాంతము గానీ, గుట్టల లాంటి వి గాని లేవు. అయినప్పటికీ ఇలా వింత జంతువు రావటం ఏమిటో అని అనుమాన పడుతున్నారు

# కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన యాదవ కుల సంఘ సభ్యులు



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూన్ 10 (అక్షరం న్యూస్)**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి సంబంధించిన యాదవ కుల సంఘ సభ్యులు జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ ని కలిసి వినతి పత్రం అందించారు రెండవ విడత గొర్రెల పంపిణీ కోసం దాదాపు 60 మంది సభ్యులు సంవత్సరం క్రితం ప్రభుత్వానికి %ణణ%లు కట్టి యున్నారు.రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం నిలిచిపోవడంతో తాము కట్టిన డబ్బులు తిరిగి తమ ఖాతాతో జమ చేయాలని కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ విషయానికి సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ డబ్బులు మీ ఖాతాలో జమ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నార్

## ప్రజా సమస్యల గురించి పంచాయతీ అధికారులతో మాట్లాడిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 10/ అక్షరం న్యూస్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచల మండల సమస్యల పై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు . అంబా సత్రం ఏరియాలో రహదారులకు లేక ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన డాక్టర్ తెల్లం వెంకట్రావు పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడి ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, నర్రా రాము అరికల తిరుపతిరావు, తాళ్లపల్లి రమేష్ గౌడ్, తాళ్ల రవి, మండల కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, కార్మిక శాఖ అధ్యక్షులు చుక్క సుధాకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మామిడి పుల్లారావు, చింతాడి రామకృష్ణ యూత్ నాయకులు గాడి విజయ్, పుల్లగిరి నాగేంద్ర, గాడి రాజేష్, జామిర్, తాజ్ తదితరులు పాల్గొన్నారు...

# గోడపత్రిక ఆవిష్కరణ

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపెట్ /జూన్ 10 (అక్షరం న్యూస్)**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.విజయలక్ష్మి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్.మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్ లైన్ %ణూూ% లో మొదటి ప్రాధాన్యతగా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంచుకొని ఎక్కువ మంది విద్యార్థులు చేరి ఇక్కడ ఉన్నటువంటి సౌకర్యాలను సంపూర్ణంగా వినియోగించుకొని ఉన్నత విద్యలను అందుకోవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు బోధన,బోధ నేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమ్మెకు దిగిన ఏరియా హాస్పిటల్ ఔట్సోర్సింగ్ కార్మికులు

**కార్మికుల ఆకలి బాధలు పట్టని ప్రభుత్వం**

**బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో చేర్చి కాంట్రాక్టు రద్దు చేయాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జే రమేష్**

**తక్షణం ఒక నెల వేతనం మంజూరు చేసిన ఐటీడీఏ పీవో**

**మిగతా పెండింగ్ వేతనాలు పది రోజులలో చెల్లించేందుకు కృషి**

**హాస్పిటల్ చైర్మన్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హామీ**

**ఎం.ఎల్.ఏ హామీతో సమ్మె తాత్కాలిక విరమణ**

**పది రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే తిరిగి సమ్మె కొనసాగిస్తాం- సిఐటియు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జూన్ 10 /అక్షరం న్యూస్ : భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు శానిటేషన్ ,సెక్యూరిటీ గార్డ్, ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్ లోపనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి సమ్మె చేపట్టారు. ఈరోజు తెల్లవారుజాము నుండి శానిటేషన్ పనులు నిలిపివేయడంతో ఎక్కడికక్కడ శానిటేషన్ పనులు స్తంభించిపోయాయి. సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఆకలి బాధలు ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు. ప్రతి నెల 7వ తేదీ లోపు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని జీవోలో ఉన్నప్పటికీ సదరు కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని, పిఎఫ్ ఈఎస్ఐ లకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు కార్మికులకు తెలియ చెప్పాల్సి ఉన్నప్పటికీ అలా చేయడం లేదని అన్నారు. కార్మికులకు రూ “15,600/- లు ఇవ్వాలని జీవోలో ఉన్నప్పటికీ కేవలం రూ “11000/- లు మాత్రమే ఇస్తున్నారని, చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో చేర్చి కాంట్రాక్టు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు జీతాలు సక్రమంగా నెల నెల చెల్లించకపోవడం వల్ల ఇంటి కిరాయిలు కట్టుకోలేక, పాలు, కిరాణా బాకీలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతినెలా కార్మికులకు జీతాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. సమ్మెతో శానిటేషన్ పనులు స్తంభించడంతో స్పందించిన హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ చొరవతో ఐటీడీఏ పీవో ఒక నెల వేతనం తక్షణమే మంజూరు చేయడం జరిగింది.హాస్పిటల్ చైర్మన్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు సమ్మె శిబిరానికి వచ్చి మిగతా రెండు నెలల పెండింగ్ వేతనాలు పది రోజులలో చెల్లించేందుకు కృషి చేస్తామని , కాంట్రాక్టర్ ను పిలిపించి కార్మికులు, సిఐటియు నాయకులు సమక్షంలో ఈఎస్ఐ, పిఎఫ్ ఇతర సమస్యలపై చర్చిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా విరమించడం జరిగింది. ఇచ్చిన హామీలను 10 రోజులలో అమలు చేయకుంటే తిరిగి సమ్మె కొనసాగిస్తామని సిఐటియు సిఐటియు నాయకులు, కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు, పి సంతోష్ కుమార్, జి లక్ష్మీకాంత్, భూపేంద్ర , రమాదేవి ,కృష్ణ భవాని , సుల్తానా, శ్రీకాంత్,పెద్ద రమణ, తదితరులు పాల్గొన్నారు. హాస్పిటల్ కార్మికుల సమ్మెకు ఐద్వా పట్టణ కమిటీ తమ సంఘీభావాన్ని తెలియజేసింది. ఐద్వా పట్టణ కార్యదర్శి డి లక్ష్మి పట్టణ ఆఫీస్ బేరర్స్ ఎన్. లీలావతి జి రాధా పట్టణ కమిటీ సభ్యులు కనక శ్రీ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ది సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ అధ్యక్షుడిగా సీతారాం ధూళిపాళ




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 10/ అక్షరం న్యూస్ :**

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు ఎడ్యుకేట్, ఆర్గనైజ్, యాజిటేట్ అనే పదాలను స్ఫూర్తి దాయకంగా తీసుకొని ప్రస్తుతం ఉన్న సమ సామాజిక రాజకీయాల పరిస్థితుల దృష్ట్యా ప్రజలలో కనీస అవసరాల పట్ల అవగాహన కల్పించి మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో భాగంగా ది సిటిజన్స్ కౌన్సిల్ అనే సంస్థను ప్రారంభించడం జరిగిందని కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో ది సిటిజన్స్ కౌన్సిల్ సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ప్రధానోద్దేశం అందరికీ విద్య, ఆరోగ్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయడం, మెరుగైన కనీస అవసరాలు అయినటు వంటి త్రాగునీరు, రోడ్లు, విద్యుత్ శక్తి, మురుగునీటి వ్యవస్థ పొందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రధాన ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం కొరకు కృషి చేయడం, సమాచార హక్కు ద్వారా ప్రభుత్వ సంస్థల పనితీరులో పారదర్శకత, సుపరిపాలన అందించే విధంగా ప్రయత్నం చేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి ముఖ్యమైన ఎన్నికల ప్రక్రియ పట్ల ప్రజలలో అవగాహన కల్పించి ఎన్నికలలో స్వచ్ఛందంగా అందరూ పాల్గొనే విధంగా ప్రోత్సహించడం, సమాజంలో నెలకొన్న అవినీతిని నిర్మూలించే విధంగా ప్రయత్నం చేయడం, కుల మతాల కతీతంగా సమ సమాజ ఏర్పాటు కొరకు కృషి చేయడం లాంటి కార్యక్రమాలతో ది సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ ముందుకు పోనుందన్నారు. ప్రజా అవసరాలు, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సేవా భావం మరియు ఆసక్తి ఉన్న ఔత్సాహికులు ఈ సంస్థలో సభ్యులుగా చేరవచ్చునన్నారు. సభ్యులుగా చేరాలనుకునే వారు స్థానికంగా ఇల్లు, స్థలం, ఫ్లాట్ ఓనర్ లేదా వారి కుటుంబ సభ్యులై ఉండాలన్నారు. ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడిగా సీతారాం ధూళిపాళ, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఆరిఫ్ మహమ్మద్, ఉపాధ్యక్షుడుగా అందే లక్ష్మణ రావు, ఉప కార్యదర్శిగా ఉపేందర్ నాథ్ రెడ్డి, కోశాధికారిగా దిలీప్ కక్కడ్, కార్య నిర్వాహక సభ్యులుగా రామ సుబ్బారెడ్డి, విద్యాసాగర్ లు ఉన్నారు. ఈ సంస్థ ప్రస్తుతం మణికొండ పురపాలక సంఘ పరిధిలో పనిచేస్తుందనీ తదుపరి ఇతర ప్రాంతాల అవసరాల దృష్ట్యా విస్తరింపబడుతుందనీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ వెల్లడించారు.

# అత్యాచారయత్నం కేసులో మూడు సంవత్సరాల జైలు శిక్ష 2000 రూపాయల జరిమాన

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 10 (అక్షరం న్యూస్)**

సిరిసిల్ల పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన బాలిక పై అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 2000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత సోమవారం తీర్పు చెప్పినట్లు పట్టణ సి.ఐ రఘుపతి తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణానికి చెందిన 10సంవత్సరాలు బాలికపై 2023 సంవత్సరంలో ఒంటరిగా ఇంటికి వెళుతున్న సమయంలో రాజీవ్ నగర్ కు చెందిన కొండ రాహుల్ అనే వ్యక్తి బాలికను హత్యాచారం చెయ్యాలనే ఉద్దేశంతో అట్టి బాలికను పక్కనే వున్న సంధి లోకి తీసుకొని వెళ్ళి ఆమెపై హత్యాచారనికి పాల్పడగా ఆ బాలిక అతని నుండి తప్పించుకొని వచ్చి వాళ్ళ తాతకు జరిగినా సంఘటన గురించి చెప్పగా అతను ఇంటికి తీసుకొని వెళ్ళి వాళ్ళ తల్లికి అప్పగించి జరిగినా సంఘటన గురించి బాలిక యొక్క తల్లికి చెప్పగా పాప యొక్క తల్లి సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు అప్పటి సిరిసిల్ల పట్టణ సీఐ అనిల్ కుమార్ నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పి.పి పెంట శ్రీనివాస్ వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్లు మహేందర్, డి.నరేందర్, లు కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశపెట్టారు. పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి మూడు 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 2000 రూపాయల జరిమానా విధించినట్లు సీఐ బి.రఘుపతి తెలిపారు.

# బి ఈ డి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన గిరిజన కళాశాల విద్యార్థులు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జూన్ 10/ అక్షరం న్యూస్ :**

ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల నుండి ఉపాధ్యాయ శిక్షణ కొరకు గిరిజన బీఈడీ కళాశాలలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం గిరిజన బీఈడీ కళాశాల రాష్ట్రంలోనే అత్యుత్తమ శిక్షణ కళాశాల గా గుర్తింపు పొందిందని, కళాశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉంటుందని , ఉపాధ్యాయ పోటీ పరీక్షలలో కూడా గిరిజన బీఈడీ కళాశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు ప్రథమంగా [illegible] ఆయన








అన్నారు. కళాశాలలో ఉపాధ్యాయ శిక్షణతో పాటు జీవన నైపుణ్యాలు, నైతికత, మూర్తిమత్వ వికాసం, తదితర అంశాల పట్ల ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. గిరిజన బీఈడీ కళాశాల పూర్తిస్థాయి వనరులతో అత్యుత్తమంగా నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఇతర అధికారుల సహాయ, సహకారాలు సూచనలతో మంచి ఫలితాలతో నిర్వహించబడుతుందని, ఇకముందు కూడా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు మరింత సమిష్టి కృషితో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పనిచేయాలని తెలుపుతూ ఈ సందర్భంగా వారికి మరియు విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.


# ఎమ్మెల్యే కవ్వంపెల్లి కి శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి గౌడ్

**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 10 (అక్షరం న్యూస్)**



మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా సోమవారం గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్గొండ తిరుపతి గౌడ్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను సన్మానించిన తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 10/ అక్షరం న్యూస్ : ఢిల్లీలో మూడవసారి భారత ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో సహచర తెలంగాణ బీజేపీ నాయకులతో పాటు పాల్గొన్న రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గంగాపురం కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ లకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని తోకల శ్రీనివాస్‌రెడ్డి సన్మానించి అభినందించారు.



## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : నార్సింగి చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 10/ అక్షరం న్యూస్ :**
నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతోపని చేస్తానని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయబాబులు అన్నారు. సోమవారం కోకాపేట్ గ్రామం ఎస్సీ సంఘం సభ్యులు కొత్తగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ జీ. శివారెడ్డి, ఏ.దుర్గేష్ యాదవ్, లక్ష్మి ప్రవళికకిరణ్, గోపాల్, సునీత, గణేష్ కుమార్, గండిపేట మండల ప్రెసిడెంట్ అశోక్ యాదవ్, ఎస్సీ సంఘం అధ్యక్షుడు ఆర్.యాదగిరి, ఉపేందర్, శిరీష్, ఎస్సీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి : బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 10/ అక్షరం న్యూస్ : తడి పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించి సహకరించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం కార్పోరేషన్ కమిషనర్ 10, 11, 12 వ డివిజన్లలో చెత్త సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ ప్రజల నుంచి సహకారం లభించినప్పుడే తడి పొడి చెత్త సేకరణ లక్ష్యం సంపూర్ణమవుతుందన్నారు. ఈ మేరకు అందరూ సహకరించాలని కోరామన్నారు. అనంతరం సానిటేషన్ సిబ్బంది, స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు తౌఫీక్, యాదగిరి, రాము, స్యాట్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపెల్లి జన్మదిన వేడుకలు



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 10 (అక్షరం న్యూస్)**
మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను సోమవారం తిమ్మాపూర్ మండలం మన్నెంపెల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేశారు.అనంతరం క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల ముఖ్య నాయకులు బ్లాక్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి తూముల శ్రీనివాస్ నాయి, రావుల శ్రీనివాస్ గౌడ్, మండల్ నాయకులు బుర్ర కనుకయ్య గౌడ్, గుంటి శ్రీనివాస్, పొట్ట శ్రీనివాస్ యాదవ్, దుర్గం మధునయ్య, బోయిని ఎల్లయ్య, తాళ్లపల్లి కిరణ్ గౌడ్, పార్నంది కిషన్, పారునంది దుర్గయ్య, రావుల కృష్ణ, గుంటి అయోధ్య, పోతుగంటి శ్రీనివాస్, గోదర చరణ్ కుమార్, సానగొండ నరసింహస్వామి, పరు నంది మల్లేశం, సుధాగోని శ్రీనివాస్ గౌడ్, గంగిపల్లి అంజయ్య, మార్త దశరథం, మచ్చ కొమురయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు : మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 10/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. సోమవారం నార్సింగి జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంను చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోపాల విజయ్ బాబు, కమీషనర్ ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, కౌన్సిలర్స్ లక్ష్మి ప్రవళిక కిరణ్, పత్తి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నార్సింగి మున్సిపాలిటీ ప్రెసిడెంట్ క్యాతం అశోక్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు కే.వినోద్, రాము పాల్గొన్నారు.



# మోడీ ప్రమాణం రోజే ఉగ్రదాడి

## మరోమారు ఉగ్రవాదుల కవ్వింపు చర్యలు రంగంలోకి దిగిన ఎన్ఐఎ

న్యూఢిల్లీ,జూన్10:
యాత్రికులే లక్ష్యంగా జమ్మూ కశ్మీర్‌లో పర్యాటక బస్సుపై ఉగ్రవాదులు దాడి జరిపిన క్రమంలో ఎన్ఐఎ రంగంఓలకి దిగింది. కొత్త ప్రభుత్వం కోలువు దీరిన వేళ పాక్ ఉగ్రవాదులు మరోమారు కవ్వింపు చర్యలకు దిగారు. ఈ దారుణానికి పాల్పడింది తామేనంటూ పాకిస్థాన్ లష్కరే తొయిబాకు చెందిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించుకుంది. అంతేకాకుండా ఇటువంటి మరిన్ని దాడులకు పాల్పడతామని హెచ్చరించింది. ప్రధానమంత్రిగా మూడోసారి మోదీ ప్రమాణ స్వీకారం చేసే రోజే ఈ దాడి జరగడం గమనార్హం. శివఖోరి ఆలయం నుంచి కట్రాలోని మాతా వైష్ణోదేవీ ఆలయానికి వెళ్తోన్న బస్సుపై ఉగ్రవాదులు ఆదివారం మెరుపుదాడి చేశారు. డ్రైవర్‌కు బు÷-లలెట్ తాకడంతో వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 9 మంది మరణించగా.. 33 మంది గాయపడ్డారు. డ్రైవర్‌తో సహా కండక్టర్ కూడా మరణించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రాణాలతో బయటపడిన బాధితులు ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. ముఖాలకు మాస్కులు పెట్టుకొని ఉన్న ఆరు లేదా ఏడుగురు ఉగ్రవాదులు బస్సుపై కాల్పులకు తెగబడ్డారు. తొలుత అన్ని వైపులా కాల్పులు జరిపిన ముష్కరులు.. బస్సు లోయలో పడగానే అటుగా వచ్చి మళ్లీ కాల్పులు కొనసాగించారు. ఆ సమయంలో తాము చనిపోయినట్లు నమ్మించేందుకు మౌనంగా ఉండిపోయాం. ఎలాగైనా ఇంటికి తిరిగి వెళ్లడమే ముఖ్యమని అనుకున్నాం. ఓ పది, పదిహేను నిమిషాల తర్వాత స్థానికులు, పోలీసులు వచ్చి మమ్మల్ని కాపాడారు' అని ప్రాణాలతో బయటపడిన పలువురు బాధితులు మీడియాకు వెల్లడించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు ఈ దాడులకు పాల్పడినట్లు పేర్కొన్న నేపథ్యంలో రంగంలోకి దిగిన ఎన్ఐఏ.. స్థానిక పోలీసులతో కలిసి దర్యాప్తు మొదలుపెట్టినట్లు సమాచారం. మరోవైపు హంతకుల వేట కోసం ఆర్మీ, సీఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు కలిసి కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. డ్రోన్లతోనూ పరిసర ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. రియాసీ, ఉధంపుర్, పూంచ్, రాజౌరీ ప్రాంతాల్లోనే ఈ ఉగ్రమూకలు తలదాచుకున్నట్లు భావిస్తున్నారు.

# ఆప్‌కు సుప్రీంలో ఊరట

## కార్యాలయం ఖాళీ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ,జూన్10: సుప్రీంకోర్టులో ఆమ్ ఆద్మీ పార్టీకి ఊరట లభించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ఏరియాలో గల ఆప్ ప్రధాన కార్యాలయాన్ని ఖాళీ చేసేందుకు గతంలో విధించిన గడువును సుప్రీంకోర్టు పొడిగించింది. గతంలో జూన్ 15 లోగా ఆప్ ఆఫీస్‌ను ఖాళీ చేయాలని గడువు విధించిన సర్వోన్నత
న్యాయస్థానం.. ఇప్పుడు ఆ గడువును ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ఏరియాలో ఆప్ ప్రధాన కార్యాలయం ఉన్నది. అయితే ఢిల్లీ హైకోర్టుకు సంబంధించిన మౌలిక సదుపాయాలను మరింత విస్తరించేందుకు ఆప్ కార్యాలయం ఉన్న ప్రదేశాన్ని హైకోర్టుకు కేటాయించారు. ఈ నేపథ్యంలో జూన్ 15లోగా ఆప్ పార్టీ ఆఫీస్‌ను ఖాళీ చేయాలని సుప్రీంకోర్టు గడువు విధించింది. అయితే ఆప్ అభ్యర్థన మేరకు ఆ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించింది. కాగా, సుప్రీంకోర్టు తీర్పుపై ఆప్ హర్షం వ్యక్తంచేసింది. సుప్రీంకోర్టు తమ కార్యాలయాన్ని ఖాళీ చేయాల్సిన గడువును మరో రెండు నెలలు పొడించడం సంతోషకర పరిణామమని ఆప్ సీనియర్ నేత సౌరభ్ భరద్వాజ్ అన్నారు. తాజా తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తమ పార్టీ కార్యాలయం కోసం స్థలం కేటాయించాలని కేంద్రాన్ని ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.'ఆప్ ఢిల్లీ పార్టీ అయినప్పుడు ఒక కార్యాలయం కావాల్సి వచ్చింది. ఆప్ జాతీయ పార్టీగా మారగానే మరో కార్యాలయం అవసరమైంది. దాంతో కేంద్ర ప్రభుత్వం మా కార్యాలయాలకు కావాల్సిన స్థలాలను కేటాయిస్తుందని సుప్రీంకోర్టు చెప్పింది. దాంతో మాకు



స్థలాలు కేటాయించాలని మేం కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నాం. కానీ ఇంతవరకు కేంద్రం మాకు ఎలాంటి స్థలాన్ని కేటాయించలేదు' అని భరద్వాజ్ వెల్లడించారు.

## బీజేఎంసీలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి : ఓం నగర్ కాలనీ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ ముదిరాజ్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 10/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఓం నగర్ కాలనీ ప్రెసిడెంట్ నవీన్ కుమార్ ముదిరాజ్ అన్నారు. సోమవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌లో అనేక విద్యుత్ సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సమస్యలను విద్యుత్ విభాగం అధికారులతో చర్చించి పరిష్కరించాలన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

## మంత్రి తలసాని ఇంట్లో విషాదం

### అనారోగ్యంతో సోదరుడు శంకర్ యాదవ్ మృతి

హైదరాబాద్,జూన్10(అక్షరం న్యూస్:మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో విషాదం నెలకొంది. తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్ సోమవారం ఉదయం మృతి చెందారు. శంకర్ యాదవ్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆరోజు తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, తలసాని శంకర్ యాదవ్ మరణం పట్ల బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బోయిన్ పల్లి మార్కెట్ అధ్యక్షుడిగా శంకర్ యాదవ్ కూడా పని చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, స్నేహితులు ఆయనను పరామర్శిస్తున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీలో కీలక నేత. సనత్ నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గతంలో బిఆర్ఏ పార్టీలో రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. 2014లో కెసిఆర్ తొలి మంత్రివర్గంలో పశు సంవర్ధక, మత్స్యశాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, సినిమాటోగ్రఫీ శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. రెండో మంత్రివర్గంలో మంత్రిగా కూడా పనిచేశారు. శ్రీనివాస్ యాదవ్ స్వర్ణను వివాహం చేసుకున్నారు. వీరికి కుమారుడు తలసాని సాయి కిరణ్ యాదవ్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గతంలో బోయిన్ పల్లి మార్కెట్ అధ్యక్షుడిగా తలసాని శంకర్ యాదవ్ పనిచేశారు.

## ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలు

### జులై 10 న ఉప ఎన్నికలు

న్యూఢిల్లీ,జూన్10: దేశంలోని ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలకు జులై 10 న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈమేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. రుపౌలీ (బీహార్), రాయ్‌గంజ్, రాణాఘాట్ దక్షిణ్, బాగ్దా, మానిక్‌తలా (పశ్చిమబెంగాల్) విక్రవాండీ (తమిళనాడు),అమర్‌వాడా (మధ్యప్రదేశ్), బద్రీనాథ్ ,మంగ్లౌర్ (ఉత్తరాఖండ్), జలంధర్ వెస్ట్ (పంజాబ్), డెహ్రా, హమీర్‌పుర్ , నాలాగఢ్(హిమాచల్ ప్రదేశ్), అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. మానిక్‌తాలా, విక్రవాండీ, మంగ్లౌర్ స్థానాల్లో ఎమ్ఎల్ఏలు మృతి చెందగా, మిగతా చోట్ల రాజీనామా చేశారు. జూన్ 14 వ తేదీన ఈ ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలియజేసింది. జూన్ 21 లోగా అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసుకోవాలని, జూన్ 24న నామినేషన్ పత్రాల పరిశీలనకు చివరితేదీగా పేర్కొంది. జులై 13న ఓట్ల లెక్కింపు జరుగుతుందని వెల్లడించింది.

## సిక్కిం సిఎంగా తమాంగ్ ప్రమాణం



గ్యాంగ్‌టెక్,జూన్10: సిక్కిం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రేమ సింగ్ తమాంగ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని గంగ్‌టాక్‌లోని పల్జోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో తమాంగ్ చేత ఆ రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ ప్రసాద్ ఆచార్య ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. దీంతో తమాంగ్ వరుసగా రెండో సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏప్రిల్ 19వ తేదీన 32 స్థానాలున్న సిక్కిం రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. వాటి ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో ప్రేమ సింగ్ తమాంగ్ సారథ్యంలోని సిక్కిం క్రాంతికారి మోర్చ పార్టీ 31 స్థానాలను కైవసం చేసుకుంది. అయితే ఆ రాష్ట్రాన్ని గత 25 ఏళ్లుగా సిక్కిం డెమోక్రటిక్ ఫ్రెంట్ (ఎస్‌డీఎఫ్) పాలిస్తూ వచ్చింది. కానీ 2019 ఎన్నికల్లో సిక్కిం క్రాంతికారి మోర్చ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో ఆ రాష్ట్ర సీఎంగా ప్రేమ సింగ్ తమాంగ్ బాధ్యతలు చేపట్టారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో సైతం సిక్కిం ఓటర్లు.. తమాంగ్ పార్టీకే పట్టం కట్టారు. దాంతో ఆయన మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, ప్రముఖులతోపాటు ఉన్నతాధికారులు సైతం హాజరయ్యారు.

## సెమి రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్ష

### ప్రభుత్వ పాఠశాల్లోనే మెరుగైన విద్య

### టెన్త్‌లో 10 జిపిఎ సాధించిన విద్యార్థులతో సిఎం రేవంత్

హైదరాబాద్,జూన్10: ప్రభుత్వ పాఠశాలలో సెమి రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 9వ తేదీ నుంచి ప్రారంభమైన జయశంకర్ బడి బాట కార్యక్రమం.. 20వ తేదీ వరకు కొనసాగు తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని అన్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, తాను ప్రభుత్వ బడుల్లోనే చదివామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పదవ తరగతిలో 10జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో సీఎం రేవంత్ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలన్నారు. నారాయణ, చైతన్య స్కూల్స్ లో చదివితే ఫోటో దిగి నా పిల్లలని చెబుతారని.. కానీ, ప్రభుత్వ స్కూల్స్ లో చదివి రాణిస్తే నా పిల్లలని చెబుతానన్నారు. 90 శాతం ఐఏస్, ఐపీఎస్ ఐఎఫ్ఎస్ అధికారులు ప్రభుత్వ బడుల్లో చదువుకున్నవారేనని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వాహణ మహిళా సంఘాలకే ఇచ్చామన్నారు. విద్యకు కేటాయించే నిధుల్లో ఎక్కువ శాతం జీతాలకే అవుతోందన్నారు. విద్యపై చేసేది ఖర్చు కాదని.. అది, పెట్టబడని చెప్పారు. విద్యపై నిరంతరం పర్యవేక్షించేందుకు ఓ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు సీఎం. గత పాలనలో ప్రభుత్వ బడులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని... విద్యార్థులు లేరనే నేపంతో బడులను మూసేశారని తెలిపారు. ప్రైవేటు స్కూల్స్ కు పంపిస్తే.. అప్పుల పాలవుతారని చెప్పారు. గ్రామాల్లో స్కూల్స్ పై నిర్లక్ష్యం వహిస్తే.. భవిష్యత్ లో తీవ్ర నష్టం జరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు.


## ముగిసిన ఎటెస్ పిజిసెట్ పరీక్ష

హైదరాబాద్,జూన్10: టీఎస్ పీజీఈసెట్ -2024 ప్రవేశ పరీక్ష విజయవంతంగా ముగిసింది. హైదరాబాద్, వరంగల్‌లో ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించారు. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మ్, ఎం ఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మ్ డీ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం ఈ పరీక్ష నిర్వహించినట్లు కన్వీనర్ పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షను రెండు సెషన్లలో నిర్వహించారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నిర్వహించిన సెషన్‌లో జియో ఇంజినీరింగ్ అండ్ జియో ఇన్ఫర్మెటిక్స్, ఫార్మసీ కోర్సులకు ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ సెషన్‌లో 7,461 మంది అభ్యర్థులకు గానూ 7179 మంది హాజరయ్యారు. 96.22 శాతం మంది పరీక్ష రాశారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు నిర్వహించిన రెండో సెషన్‌లో సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీ, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ వంటి కోర్సులకు ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ సెషన్‌కు 5477 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 4898 మంది హాజరయ్యారు. 89.43 శాతం మంది పరీక్ష రాశారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి 2లక్షల ఇన్సూరెన్స్

### కార్యకర్తలకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే కొత్త

సిద్దిపేట,జూన్10(ఆర్ఎన్ఎ): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారిని కడుపులో పెట్టుకొని చూస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి టౌన్‌కు చెందిన కాస కల్యాణ్ బీఆర్ఎస్‌లో కీలక కార్యకర్తగా పార్టీకి సేవలు అందిస్తూ ఇటీవలేరోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కల్యాణ్‌కు బీఆర్ఎస్ పార్టీలో పార్టీ సభ్యత్వం ఉండడంతో రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును సోమవారం
ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకునేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. గ్రామాల్లోని ప్రజలు అధైర్య పడకుండా ఉంటూ పార్టీకి వెన్నుదన్నుగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు వల్లాల తస్యనారాయణ, నంట బాపురెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సల్లూరి మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాస కిష్టయ్య, కాస నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గోవధశాలలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి

**మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత**



పెద్దపల్లి టౌన్ జూన్ 10 అక్షరం న్యూస్

పెద్దపల్లి నగరంలో అనుమతి లేకుండా కొనసాగుతున్న గోవధశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందువాహిని జిల్లా సహసంయోజక్ ఉయ్యంకార్ సాయి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం అధికారి శివప్రసాద్ కి సోమవారం ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ ఈ నెల 17న బక్రీద్ నేపథ్యంలో పెద్ద ఎత్తున గోవులను వధించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు కోట్లాది మంది హిందువులు ఆరాధ్య దైవంగా భావించే గోమాతను కొంతమంది వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా వధిస్తున్నారని ఆరోపించారు గోవులను తరలించే వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు గత ఏడాది లాగే గోవధ నిషేద చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు గోవధ చేయడం చట్ట విరుద్ధమని అలాంటి వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు వినతిపత్రం అందించిన వారిలో నగర అధ్యక్షుడు పూసాల శ్యాం ప్రధాన కార్యదర్శి వెంకట్ సాయి నాయకులు రాకేష్ వెంకటేష్ అరుణ్ రీక్షిత్ పవన్ శ్రీకాంత్ అజయ్ నరేష్ తదితరులు ఉన్నారు

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యపరిచే కుట్రలను ప్రతిఘటించండి...

- **ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి...**
- **ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా, వినతి పత్రం అందజేత...**
- **మోకాళ్ళ మురళీకృష్ణ సిపిఐ(ఎం. ఎల్.)న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి...**



మహబూబాబాద్ /గార్ల /జూన్ 10/అక్షరం న్యూస్...

ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా, పథకాన్ని నిర్వీర్యపరిచే కుట్రలను ప్రతిఘటించాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఎంపీడీఓ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మోకాళ్ళ మురళీకృష్ణ మాట్లాడుతూ, 2005 లో ప్రారంభమైన ఉపాధి హామీ పథకం వంద రోజుల పాటు లక్షలాది కుటుంబాలకు ఉపాధిని, ఆదాయాన్ని కల్పిస్తుందని, కానీ వంద రోజుల పని ఆదాయం పేద కుటుంబానికి సరిపోవడంలేదని, రెండు వందల కూలి పని దినాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా పాలకులు ఉపాధి పథకానికి చాలి చాలని నిధులు కేటాయిస్తూ, నిధుల కొరతతో చేసిన పని దినాలకు కూలి ఇవ్వడం లేదని వారు విమర్శించారు. గత రెండేళ్లలో 8 కోట్ల మందిని ఉపాధి హామీ పథకం నుండి తొలగించినట్లు ఇటీవల పౌర సమాజ సంఘాలు విడుదల చేసిన నివేదికలో వెల్లడైందని, ఈ పథకం అమలుకు ప్రత్యేకంగా యంత్రాంగాన్ని కేటాయించలేదని, తక్షణమే యంత్రాంగాన్ని కేటాయించి పథకం సక్రమంగా అమలు జరపటానికి ప్రభుత్వం పూనుకోవాలని డిమాండ్ చేశారు. కూలీల వేతనం రోజుకు 300 చెల్లించాలని చట్టంలో ఉన్నప్పటికీని 200 రూపాయలు కూలి కూడా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనికి కూలి డబ్బులు చెల్లించడంలో విపరీతంగా జాప్యం జరుగుతుందని, తక్షణమే పెండింగ్ కూలి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ మెట్లకు గౌరవ వేతనం ఇవ్వాలని, పని ప్రదేశంలో చట్టంలో పొందుపరిచిన విధంగా సౌకర్యాలు కల్పించాలని, దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే జాబ్ కార్డులు మంజూరు చేయాలని, సామాజిక తనిఖీ పేరా రికవరీలకు స్వస్తి పలకాలని, సామాజిక తనిఖీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం కోసం ప్రభుత్వం ఈ రకమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని, తక్షణమే పైన పేర్కొన్న సమస్యలు పరిష్కరించకపోతే ఉపాధి కూలీలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు రామగిరి బిక్షం, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, రైతు కూలీ సంఘం నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, బీరెడ్డి సంగన్న,ఏనుగుల మురళి, ధరావత్ మంగీలాల్, వీరబోయిన ఐలయ్య , రెడ్డిమల్ల విశ్వనాధం, గుండెబోయిన లింగమల్లు, గుగులోత్ హన్మ,ఊకే శేషు, కొదుమూరి నాగేశ్వరరావు,పి డి ఎస్ యు నాయకులు నేతకాని రాకేష్, సమ్మక్క,కమలమ్మ,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే డడాక్టర్ మురళి నాయక్...



మహబూబాబాద్ /గార్ల /జూన్ 10/అక్షరం న్యూస్...మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్. అనంతరం ఆసుపత్రి లో పలు రికార్డులను పరిశీలించారు. పలు వార్డులు తిరుగుతు రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ వారికి మెరుగైన వైద్యం అందించాలని అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్య సిబ్బందితో మీటింగ్ నిర్వహించారు.ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలున్న వాటిని తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని అక్కడున్నటువంటి సూపరింటెండెంట్ కి, మరియు వైద్య అధికారులకు సూచించారు. ఆస్పత్రి సిబ్బంది ఎవరైనా రోగులతో దురుసుగా ప్రవర్తించిన వారి పైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**డీఈవో ఆఫీసులో వినతి పత్రం అందించిన ఏబీవీపీ కార్యకర్తలు**



పెద్దపల్లి టౌన్ జూన్ 10 అక్షరం న్యూస్

అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తూ వివిధ రకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు 1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుక వచ్చిన జీవో నెంబర్ 1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని చెప్తున్న వాటిని ఏ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా డొనేషన్లు స్పెషల్ ఫీజులు బస్సు ఫీజు యూనిఫామ్ ఫీజు బుక్స్ ఫీజ్ అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగానూ వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు అదే విధంగా 2009 లో వచ్చిన జీవో నెంబర్ 91 ప్రకారం కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు టెక్నో ఈ టెక్నో డిజి టాలెంట్ ఒలింపియాడ్ అనే బ్రాండ్ పేరుతో పాఠశాల వద్దని పాఠ్యపుస్తకాలను అమ్మొవద్దని ఉన్న వాటిని కూడా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల పట్టించుకోవడంలేదని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు మొద్దునిద్ర వీడి స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపును రద్దుచేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ కరీంనగర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ పెద్దపల్లి నగర కార్యదర్శి యతిరాజు అజయ్ నాయకులు రిషి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక చేయూత...

**అనారోగ్యం తో మృతి చెందిన ఉపాధ్యాయుడి పిల్లలకు ఉచిత విద్యను అందజేస్తామని హామీ ఇచ్చిన విశ్వశాంతి యాజమాన్యం...**




మహబూబాబాద్ /గార్ల /జూన్ 10/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన పాతపోచారం గ్రామానికి చెందిన మల్లికంటి నర్సయ్య కుటుంబానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, దాతలు గంగావత్ రాంసింగ్ నాయక్, షేక్ ఖాదర్ బాబా మార్బుల్ ఆధ్వర్యంలో ఆర్థికంగా చేయూతనందించారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్న ఇన్కమ్ టాక్స్ విశ్రాంత అధికారి గంగావత్ రాంసింగ్ నాయక్, పాఠశాల కరస్పాండెంట్ మరియు సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవ రెడ్డి, ఖాదర్ బాబా, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి 50వేల రూపాయల విలువ గల బ్యాంకు పిక్స్ డ్ డిపాజిట్ బాండ్ ను మృతుడి భార్య మమత, పిల్లలు కీర్తి మేఘనలకు అందజేశారు. ఈసందర్భంగా ఇన్కమ్ టాక్స్ విశ్రాంత అధికారి గంగావత్ రాంసింగ్ నాయక్, పాఠశాల కరస్పాండెంట్ మరియు సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఇంటి పెద్ద దిక్కు కుటుంబానికి దూరం కావడం బాధాకరం అన్నారు. ధైర్యంగా ఉండి, కుటుంబ బాధ్యతలను బుజాలపై వేస్తూ మనోధైర్యంతో ముందుకు సాగాలని తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఇద్దరు పిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తామని పాఠశాల యాజమాన్యం తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గార్ల సి హెచ్ సి లో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలి...

- **వైద్యులు అందుబాటులో ఉండాలి...**
- **సక్రమంగా విధులు నిర్వర్తించకుండా ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలి...**
- **పార్ట్ టైం పేరుతో విధులకు డుమ్మా కొడుతున్న వైద్యుల పై జిల్లా కలెక్టర్ కు వినతి...**
- **గుండెబోయిన నాగమణి సీతంపేట ఎంపీటీసీ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు...**





మహబూబాబాద్ /గార్ల /జూన్ 10/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల కేంద్రములోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో నలుగురు వైద్యులు ఆసుపత్రి లో సక్రమంగా పని చేయకుండా ప్రతి రోజు రోగులకు అందుబాటులో ఉండకుండా మధ్యాహ్నం 12 గంటలకు వెళ్ళిపోతు, రోగులకు అందుబాటులో ఉండకుండా నిరుపేద ప్రజలకు వైద్యానికి దూరం చేస్తున్నారని సీతంపేట ఎంపీటీసీ, మరియు మహిళా మోర్చా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి అన్నారు.గార్ల ప్రభుత్వ ఆసుపత్రి లో నెలకొన్న సమస్యలు, స్థానికంగా ఉండకుండా, పార్ట్ టైం వైద్య సేవలపేరుతో రోగులకు అందుబాటులో లేని వైద్యుల పై మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గార్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన నలుగురు వైద్యులు లు రాత్రి,పగలు ప్రజలకు , మరియు రోగులకు అందుబాటులో ఉండి వైద్యం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరటం జరిగిందని అన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత డి ఎం హెచ్ ఓ తో మాట్లాడి వైద్యులు లు 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆజ్మీర రాము,పునెం రాంబాబు,విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా బిసిజి వ్యాక్సిన్ అందించేందుకు కార్యాచరణ రూపొందించి...

- **అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ టీక పై అవగాహన...**
- **డాక్టర్ బి. కళావతి బాయి,జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి...**



మహబూబాబాద్ /గార్ల /జూన్ 10/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక రోడ్డులో ఐఎంఏ హాల్ లో జిల్లాలో ఉన్న వైద్యాధికారులకు, పల్లె దవాఖానా డాక్టర్లకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కి, సూపర్వైజర్ స్టాఫ్ కి, మరియు ఆశా నోడల్ పర్సన్ కి, వయోజన బీసీజీ వ్యాక్సిన్ పై అవగాహన అవగాహనా కల్పించారు. అనంతరం డాక్టర్ బి. కళావతి బాయి మాట్లాడుతూ,జిల్లాలో 18 సంవత్సరాల పైబడిన వారందరికీ బీసీజీ టీకా అందించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు..జిల్లాలోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సిన్ అందించేందుకు అవసరమైన కార్యాచరణ తయారు చేయాలని, ఈ శిక్షణ పూర్తయిన తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. బీసీజి,వ్యాక్సిన్ సార్వత్రిక వ్యాధికి నిరోధక టీకాగా చిన్న పిల్లలకి ఇచ్చేదని, పెద్ద వాళ్లకు అడల్ట్ డోస్ ఇస్తారని, ఎలాంటి అపోహలు పడవద్దని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్ వాక్సినేషన్ కేంద్ర లో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరెవరికి ఇవ్వాలనేది సర్వే ఆధారంగా గుర్తించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ఎచ్ఓ డాక్టర్ అంబరీష్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ ప్రశాంత్, డబ్ల్యూహెచ్ఓ కాన్సల్టెంట్, ఎన్ టి ఇ పి కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు, డాక్టర్ బిందు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, కెవి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, వడ్డే బోయిన శ్రీనివాస్, డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, డీడియం సౌమిత్,నీలిమ శ్వేత, అశోక్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా అడ్మిషన్ చేస్తున్న, గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి...

- **బయ్యారం మండలంలో అనుమతులు లేకుండా అడ్మిషన్ చేస్తున్న పాఠశాలలు...**
- **విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి...**
- **ప్రవేట్ ఫీజుల దోపిడిని అరికట్టాలి...**
- **పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్...**

మహబూబాబాద్ /గార్ల /జూన్ 10/అక్షరం న్యూస్...

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రయివేట్,కార్పొరేట్ పాఠశాల, కళాశాలలో ఫీజులో దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండల కేంద్రంలో పి డి ఎస్ యు నాయకులు శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బానోత్ దేవేందర్ మాట్లాడుతూ, బయ్యారం లో అనుమతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్ మరియు పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్లు చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా ఫీజులు అదుపు లేకుండా మితిమీరి పెంచుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి జలగల్లా ఫీజులు వసూలు చేస్తూ పట్టిపీడిస్తున్నారని అన్నారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు 25% ఉచితంగా విద్యను అందించాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దోపిడి అరికట్టాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కార్తీక్, శ్రీరామ్, మహేందర్, సంతోష్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.



## సర్కారు బడిలోన చదవాలిరా ..

**పాటను విడుదల చేసిన బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**



కరీంనగర్/సైదాపూర్,జూన్10(అక్షరం న్యూస్):

రచయిత గాయకుడు అనపురం రమేశ్ రాసిన సర్కారు బడిలోన చదవాలిరా అనే మోటివేషన్ పాటను బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మనపల్లెమస్తి యూట్యూబ్ చానల్ ఆదివారం రాత్రి హుస్నాబాద్ లో మంత్రి కార్యాలయంలో పోస్టర్,పాట ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించారు.ఈ పాటను అనపురం రమేశ్ గౌడ్ రాసి పాడగా ఫిమేల్ సింగర్ గా మంచాల నిఖిల పాడారు.మ్యూజిక్:విల్సన్ అందించగాడిఓపి సంతోష్ స్టార్ చేసినట్లు,అనంతరం బిసి సంక్షేమ నాయకులు మార్క అనిల్ గౌడ్ అనపురం రమేశ్ గౌడ్ ను శాలువాతో సన్మానించినట్లు,పలువురు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించినట్లు అనపురం రమేశ్ గౌడ్ తెలిపారు.ఇక్కడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి,కేతిరి లక్ష్మారెడ్డి,కర్ణకంటి మంజుల అనపురం శ్రీనివాస్,గడ్డం కనకయ్య,సారయ్య,పిల్లి రమేశ్,రాజు,వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా జి సక్రు ఎన్నిక...



ఆదివాసుల హక్కులు, సంక్షేమం కై పోరాడుతాను జి. సక్రు...

మహబూబాబాద్ /గార్ల /జూన్ 10/అక్షరం న్యూస్...

తెలంగాణ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా జి సక్రు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జి సక్రు మాట్లాడుతూ,ఆదివాసుల సంక్షేమానికై, ఆదివాసుల హక్కులకై, ఆదివాసుల అణిచివేత పై, తెలంగాణలో ఆదివాసులు తరపున పోరాడుతానని అన్నారు. ఆదివాసులు ఇంకా అగ్ర వర్గాల వారి చేతిలో ఆర్థికంగా ,సామాజికంగా ,దోచుకోబడుతున్నారని, అధిక శాతం ఆదివాసులు, సాగు చేసుకుంటున్న పోడు భూములకు ,హక్కు పత్రాలకు నోచుకోక, ప్రభుత్వం చే వివక్షతకు గురవుతున్నారని అన్నారు.ఆదివాసుల గ్రామాలలో కనీస సౌకర్యాలు లేక విద్య, వైద్య ,ఉపాధి, కూడు, గూడు ,లేక అవస్థలు పడుతున్న ప్రభుత్వాలు మారుతున్నావే తప్ప ఆదివాసుల తలరాతలు మారటం లేదని ఈ సమయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆదివాసులను సంఘటిత పరిచి పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.దీనికి గాను ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ను బలోపేతం చేసుకుని ముందుకు సాగాలని, అందుకు గాను రాష్ట్ర కార్య వర్గ సభ్యునిగా తనని ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సంపేట గౌడ సంక్షేమ సహకార పరిమితి సంఘం 2 వ వార్షికోత్సవ సభ



వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జూన్ 10 అక్షరం న్యూస్ /నెల

నెల పొదుపులు చేసుకోవడం వలన గౌడ కులస్తుల కుటుంబాలు భవిష్యత్తులో పురోగతి పొందుతాయని గౌడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గండి లింగయ్య గౌడ్ అన్నారు.నర్సంపేట డివిజన్ గౌడ సంక్షేమ సహకార పరిమితి సంఘం ద్వితీయ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్స్ లో అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్ అధ్యక్షతన జరుగగా ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్ సంఘ నివేదిక సమర్పించారు. సంఘంలో నిధులు రూ.1 కోటి 13 లక్షల 61 వేల 433 మొత్తంగా కాగా ప్రతి సభ్యుని వాటా రూ.29 వేల 80 ఉండగా అందులో మొత్తం ఖర్చులు రూ.1లక్షా 65 వేల 410 లు అయినట్లు ఆర్థిక కార్యదర్శి గండి రాము గౌడ్ ప్రవేశపెట్టగా మహా సభకు హాజరైన సభ్యులు ఆమోదించారు.అనంతరం సంఘ అభివృద్ధి కోసం పలు విధాలుగా చర్చించుకున్నారు. గౌడ వెల్ఫేర్ కమ్యూనిటీ భవన ఏర్పాటు, ప్రతి సభ్యునికి గ్రూపు ఇన్సూరెన్స్ చేయించుటకు 2 లక్షల వరకు సాధారణ ఋణము మంజూరు లాంటి అంశాలు తీర్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లింగయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడకుల ఐక్యత కోసం, సంక్షేమం కోసం ఒకరికొకరు సహకరించుకోవాలని తెలిపారు.

ఈ మహాసభలో కార్యవర్గ సభ్యులు బూర అశోక్ గౌడ్,ఊడుగుల శ్రీనువాస్ గౌడ్,బూర వేణు గౌడ్,రావుల లక్ష్మీనారాయణ గౌడ్, గంధం చంద్రమౌళి గౌడ్,కక్కెర్ల అశోక్ గౌడ్,గండి నర్సయ్య గౌడ్,కందుకూరి జనార్దన్ గౌడ్,వల్లాల శ్రీహరి గౌడ్,నవీన్ కుమార్ గౌడ్ ,చీకటి శోభారాణి గౌడ్,దొంతి శ్రీలత గౌడ్,రామగోని సుధాకర్ గౌడ్,గొడిశాల భాస్కర్ గౌడ్,గండి సంతోష్ గౌడ్ ,ఆనంతుల రమేష్ గౌడ్,కారుపోతుల విజయకుమార్ గౌడ్,తాళ్లపెళ్ళి చంద్రమౌళి గౌడ్,పంజాల వెంకట్ గౌడ్,జూలూరి హరిప్రసాద్ గౌడ్,తాళ్లపెళ్ళి కృష్ణ గౌడ్,కందుల శ్రీనివాస్ గౌడ్,గుల్లపెల్లి ఉమెందర్ గౌడ్ ,గిరగాని సాంబయ్య గౌడ్,వేముల సాంబయ్య గౌడ్,నాగేళ్లి వెంకటనారాయన గౌడ్,సోల్తీ సారయ్య గౌడ్,దొమ్మతి సత్యం గౌడ్,డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్,గండి యాదగిరి గౌడ్,పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్,తాబేటీ రవి గౌడ్ గారు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి...

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**



మహబూబాబాద్ /గార్ల /జూన్ 10/అక్షరం న్యూస్...

ప్రజల నుండి స్వీకరించిన గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో , అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ గార్లు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో 113 దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో సీఈఓ నర్మద, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -10 అక్షరం న్యూస్

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీతో కలిసిపాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రోజు మొత్తం (42) దరఖాస్తులు రాగా, అందులో రెవెన్యూ (12), ఇతర శాఖలకు చెందినవి (30) ఉన్నాయని తెలిపారు.గోదావరిఖని పవర్ హౌస్ కాలనీకి చెందిన చల్లా బక్కరెడ్డి గోదావరిఖని లోని జనగామ శివారు సర్వే నెంబర్ 728/బి లో 0-07 గుంటల తమ భూమిలో ఉన్న ప్రహరీ గోడను కూలగొట్టిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, గోదావరిఖని ఏసీపీకి రాస్తూ విచారణ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.మంథని మండలం సిరిపురం గ్రామానికి చెందిన దాసరి చంద్ర మోహన్ అనే రైతు మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ , సీఈవో లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న, సన్నకారు రైతులకు అందించే ప్రోత్సాహకాలను పెట్టుబడి దారులకు, రాజకీయ పలుకుబడిదారులకు రుణాలు అందించి డబ్బులు పోగేసుకుంటున్నారని వీరిపై చర్యలు తీసుకుని మామూలు రైతులకు రుణాలు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సహకార అధికారికి రాస్తూ సంపూర్ణ నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

కమాన్ పూర్ కు చెందిన జి.శశిరేఖ తన భర్త జి.రామరాజు పంచాయతీ కార్యదర్శిగా పదవి విరమణ పొందిన తరువాత మరణించారని, ఆయన సర్వీస్ కాలంలో సస్పెన్షన్ ఉన్న కాలానికి సంబంధించి ఇంక్రిమెంట్, హాఫ్ పే లీవ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ మానవతా దృక్పథంతో నిబంధనలు ప్రకారం సానుకూలంగా స్పందించి త్వరితగతిన సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే జూన్ 13 లోగా తెలియజేయాలి

**... డి.ఎం.అండ్ హెచ్.ఓ. డాక్టర్ కె. ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -10 అక్షరం న్యూస్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పెద్దపల్లి పరిధిలో గల (60) పోస్టులకు జారీ చేసిన ఉద్యోగ ప్రకటనకు సంబంధించిన మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉన్నవారు జూన్ 13 సాయంత్రం 5 గంటల లోగా సమర్పించి పరిష్కరించుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయ పరిధిలోని (14) రకాల పోస్టులలో, వైద్యాధికారి- ఆర్.బి. ఎస్.కె (08) వైద్యాధికారి- బస్తీ దవాఖాన (01), దంత వైద్యాదికారి (01), యం.ఎల్. హెచ్.పి. (09), స్టాఫ్ నర్స్ (25), సైకాలజిస్ట్ (01), ఎర్లీ ఇటర్వెన్షనిస్ట్ కమ్ స్పెషల్ ఎడ్యుకేటర్ (01), అడియోలజిస్ట్ / స్పీచ్ థెరపిస్టు (01), పార్మాసిస్ట్ (02), వి.సి.సి.ఎమ్ (01), డి.ఇ.ఒ కమ్ అకౌంటెంట్ (01), ఏ.ఎన్.ఎం. (07), ఆప్తోమెట్రిస్ట్ (01), సపోర్టింగ్ స్టాఫ్ (01) లను కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిపై మొత్తం (60) పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబందించిన మెరిట్ జాబితాన ఈనెల 11న జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం నోటీసు బోర్డుపై అలాగే జిల్లా వెబ్సైట్ %ఒఒఒ.జూవనఙుజూఖశ్రీశ్రీఱ్.వశ్రీఖఅస్త్రుఙు.స్త్రశీజ.ఱఅ% నందు ప్రదర్శించడం జరుగుతుందని, మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే సంబంధిత డాక్యుమెంట్లతో జూన్ 13 సాయంత్రం 5 గంటల లోగా సమర్పించి పరిష్కరించుకోవాలని, తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలు చేయబడవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి టౌన్ జూన్ 10 అక్షరం న్యూస్

తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మరియు వారి కుటుంబ సభ్యులు సోమవారం రోజున ఉదయం దర్శించుకున్నారు అలాగే ఎమ్మెల్యే దంపతులు స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అష్ట ఆశ్వర్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు అనంతరం దేవస్థాన అర్చకులు ఎమ్మెల్యే విజయరమణ రావు దంపతులకు వేద మంత్రాలతో శాలువా కప్పి స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనం చేశారు.

## కాజిపల్లి అంగన్వాడి కేంద్రంలో బడిబాట




జ్యోతినగర జూన్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఐసీడీఎస్ ప్రాజెక్టు రామగుండం అర్బన్ అధికారుల సూచన మేరకు సోమవారం కాజిపల్లి 3 లో అంగన్వాడి కేంద్రంలో అంగన్ వాడి బడి బాట కార్యక్రమం చేసారు. అంగన్వాడి టీచర్ బి పద్మ ఆధ్యర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ విద్య ఆట పాటల విద్య, అంగన్వాడి ముద్దు ప్రైవేట్ వద్దు, ఆహ్లాదం ఆనందం అభివృద్ధి అంగన్వాడి ఆశయం, ఆటపాటలకు ఒడి అంగన్వాడి బడి అని నినాదాలు చేశారు. అంగన్వాడీ బడిలోనే పిల్లలను చేర్పించాలి అని కాజిపల్లి గ్రామం లోని వీధుల్లో ప్రచారం చేసారు.

## బాలయ్య అభిమానులచే అంగన్వాడికి రైస్ కుక్కర్ బహుకరణ

**నందమూరి బాలకృష్ణ 64వ జన్మదినం సందర్భంగా డి టైప్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా సంబరాలు.**



జ్యోతి నగర్ జూన్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : నందమూరి బాలకృష్ణ 64వ, జన్మదిన వేడుకలు ఎన్టీపీసీ లోని డి టైప్ అంగన్వాడి కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి ఆద్వర్యంలో అంగన్ వాడి పిల్లల మధ్యలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి రైస్ కుక్కర్ ని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సూపర్ వైసర్ పుష్పాలత, అంగన్వాడీ టీచర్ కే సుజాత , ఆయా పుష్ప కి బహుమానంగా అందజేశారు.ఈ సందర్భంగా యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి మాట్లాడారు. యువరత్న నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు నటన రంగంలో, రాజకీయ రంగంలో, సేవా రంగంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు ఈ వయసులో కూడా యువ హీరోలకు దీటుగా సినిమాలు చేస్తూ కలెక్షన్లలో వారికి తగ్గకుండా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.మూడవ సారి హిందూపూర్ ఎం ఎల్ ఏ గా విజయం సాధించడం తో వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆదేవుని ప్రార్థిస్తున్నామని అన్నారు ఈకార్యక్రమంలో యువరత్న సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి, మద్రి ప్రకాష్ రెడ్డి, మిల్కురి శ్రీనివాస్ పెద్ద సంఖ్యలో అభిమానులు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బావిలో పడి యువకుడు మృతి



కరీంనగర్/సైదాపూర్,జూన్10(అక్షరం న్యూస్):మండలంలోని ఘనపూర్ తండ కు చెందిన బాణోతు ఆంజనేయులు(18)అనే యువకుడు బావిలో పడి మృతి చెందారు.వివరాలు ఘనపూర్ తండాకు చెందిన బానోతు మోతీలాల్ కుమారుడు ఆంజనేయులు డిగ్రీ ప్రథమ సంవత్సరం చదివి ఇంటివద్దనే ఉంటున్నాడు. ఆదివారం రాత్రి బహిర్భూమికి వెళ్లిన తన కుమారుడు ఆంజనేయులు ఎంతకు ఇంటికి తిరిగి రాకపోవడంతో సోమవారం ఉదయం వెతుకుతుండగా ఘనపూర్ శివారులో గల బావి వద్ద తన కుమారుడి చెప్పులు,సెల్ ఫోన్ కనిపించగా,ఆ బావిలో నీళ్ళు మోటారు పెట్టి తొలగించగా తనకుమారుడి కనిపించినట్లు గా గ్రామస్తులు తెలిపారు.తన కుమారుడి మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని,బహిర్భూమికి కి వెళ్లి బావి లో ప్రమాదవశాత్తు కాలు జారి చనిపోయాడని పోలీసులకు పిర్యాదు చేయగా ఎస్ఐ జన్ను ఆరోగ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు.

## మహిళ సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టి అందజేత



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 10 అక్షరం న్యూస్ :

రామగిరి మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలోని 29 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన 1761 యూనిఫాం( ఏకరూప దుస్తులను) రామగిరి మండల సమాఖ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో 60 మంది మహిళా సభ్యులు ప్రతి విద్యార్థినీకి కుట్టించి రామగిరి మండలంలోని ఎంఈవో కార్యాలయం లో అందజేయడం జరిగింది . ఒక జత పుట్టినందుకు మహిళా సంఘాల సభ్యులకు 75 రూపాయలు చెల్లించారు. దీనివలన మహిళలకు పని కల్పించి ఆదాయం సమకూర్చడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎపిఎం స్వరూపరాణి, సిసిలు బాపు, శంకర్, శోభారాణి పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం ఆసుపత్రుల్లో సౌకర్యాలు కల్పించాలి...

**డాక్టర్ బి. కళావతి బాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి....**



మహబూబాబాద్ /గార్ల /జూన్ 10/అక్షరం న్యూస్...

మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బి. కళావతి భాయి మహబూబాబాద్ పట్టణంలోని హాసిని ఫిజియోథెరపీ క్లినిక్, అరవింద్ హాస్పిటల్, రమేష్ చంద్ర మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, కీర్తి హాస్పిటల్ తదితర హాస్పిటల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 ప్రకారం ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆసుపత్రులు యాజమాన్యాలను కోరడం జరిగింది. ప్రతి హాస్పిటల్ నందు ఆక్ట్ ప్రకారం ఓ పి, సర్జరీలు వైద్యపరమైన సేవలకు రేట్ల పట్టికను పెట్టాలని ఆదేశించారు. అలాగే యాక్ట్ ప్రకారం ప్రతి హాస్పిటల్ డయాగ్నొస్టిక్ సెంటర్లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. హాస్పిటల్ ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నడిపిస్తున్నట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు. అలాగే హాస్పిటల్ లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను విద్యాపరమైన అర్హతలు మొదలైనవి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఇవ్వవలసిందిగా ఆదేశించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి శ్రీమతి బి.కళావతి భాయి గారితో పాటుగా కావేటి మంగమ్మ డి పి హెచ్ ఎన్ ఓ, మహేందర్ రెడ్డి,ఆరోగ్య విద్యా బోధకులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో విస్తృత ప్రచారం




కరీంనగర్/సైదాపూర్,జూన్10(అక్షరం న్యూస్):ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం చేస్తున్నారు.మండల కేంద్రంలోని వెన్కేపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మండలంలోని సైదాపూర్,వెన్కేపల్లి, జాగిరిపల్లి,గర్రెపల్లి, ఘనపూర్,బొత్తలపల్లి, రామచంద్రాపూర్,కురుమపల్లి గ్రామాలలో ఇంటింటా తిరుగుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యతో పాటు,డిజిటల్ విద్యాబోధన,అత్యాధునిక సౌకర్యాలు,ఉచిత పుస్తకాలు, సన్నబియ్యంతో నాణ్యమైన ఉచిత మధ్యాహ్న భోజనంతో పాటు యునిఫాం ఇస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.ఈ విద్యాసంవత్సరం వెన్కేపల్లి పాఠశాలలో పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.మానసిక ఉల్లాసం పంచే ఆహ్లాదకర విశాల మైదానంలో క్రీడా నైపుణ్య శిక్షణ, సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దిన వె న్కే పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెరుగు దేవేందర్ రెడ్డి కోరారు. ఈ బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పులి ఇంద్రకరణ్ రెడ్డి జన్మదిన సంబరాలు



కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా జూన్ 9 అక్షరం న్యూస్ :

కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్ ) జన్మదిన వేడుకలను ఆదివారం రోజున మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసి బాణాసంచా కాల్చి శాలువతో ఘనంగా సత్కరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) జూన్ 10: మోటారు సైకిల్ అదుపు తప్పి రోడ్డు పక్కన పడిపోవడంతో మోటారు సైకిల్ నడుపుతున్న యువక డి తలకు తీవ్ర గాయాలు కావడంతో అతను దుర్మరణం చెందిన సంఘటన వరంగల్- హైదరాబాద్ జాతీయ రహదారిపై మ%శీ%డలంలోని నిడిగొండ పై ఓవర్ బ్రిడ్జిపై ఆదివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మహ్మద్ కైసర్ పాషా (35) రఘునాథపల్లి మండల కేంద్రంలోని బంధువుల ఇంట్లో జరిగిన వేడ కకు హాజరై తిరిగి తన మోటారు సైకిల్ పై జనగామకు వెళు న్న క్రమంలో నిడిగొండ బ్రిడ్జిపై మోటారు సైకిల్ అదుపు తప్పడంతో కింద పడిపోయాడు. ఘటనలో మహ్మద్ కైసర్ పాషా తలకు తీవ్ర గాయాలు కాగా, అతను మృతి చెందాడు, మృతుడికి భార్య సోనీ, కుమారుడు సోయబ్, కుమార్తె షిరిన్ ఉన్నారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు. చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

# "స్టెప్" ఆధ్వర్యంలో ఉచిత సంపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు

**గుంటూరు జిల్లాలో జూన్ 16, 17 తేదీలలో ప్రారంభం**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.10 /అక్షరం న్యూస్‌బీ స్టూడెంట్స్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్ ( స్టెప్) ఆధ్వర్యంలో రెండు రోజుల ఉచిత సంపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని 'స్టెప్' నిర్వాహకులు కోరారు. సోమవారం సాయంత్రం స్థానిక ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన స్టెప్ జిల్లా కార్య నిర్వహణ కమిటీ సమావేశంలో విషయాలను వెల్లడించారు. ఈనెల 16,17 తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలో ఉచిత శిక్షణతో పాటు, భోజన వసతి, మెటీరియల్, సర్టిఫికెట్స్ అందజేయనున్నట్లు వెల్లడించారు.సామాన్యున్ని శక్తివంతంగా మార్చడం ఎలా? అనే కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహతో కూడిన, శక్తివంతమైన నాయకులను తయారు చేయడమే లక్ష్యంగా రెండు రోజులు పాటు ఒక రూపాయి కూడా ఆశించకుండా, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణను అందజేస్తున్నామన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, రెండు తెలుగు రాష్ట్రాలలో పేరుగాంచిన సైకాలజిస్ట్, డా. ప్రత్యూష సుబ్బారావు, సంస్థ ప్రిన్సిపాల్ డా. బత్తుల కృష్ణయ్య లు నేతృత్వం వహించే, సామాజిక ఉద్యమ సంస్థ అయిన 'స్టెప్' ఆధ్వర్యంలో తరగతులు గుంటూరులో జరుగుతాయని తెలిపారు. తరగతులకు హాజరు కావాలనుకునేవారు పూర్తి సమాచారం కోసం 9963188715, 9550479388 నెంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్టెప్ భద్రాద్రి జిల్లా కో-ఆర్డినేటర్ జి. సుగుణా రావు, సభ్యులు ఎం.డి. ముస్తఫా, బంగారి శంకర్, మొక్కల రాజశేఖర్, గడ్డం రాజశేఖర్, సురేష్ నాయక్ లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల అధ్వర్యంలో బడిబాట




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 10 అక్షరం న్యూస్ :

మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు మంథని ఆధ్వర్యంలో అంగన్ వాడి కేంద్రాల టీచర్లు బడి - బాట కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించనున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ తీశారు. అంగన్వాడి టీచర్లు వి.రజిత, జీ. అనసూర్య, డి.రమాదేవి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

**మార్చిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ మైనారిటీ జిల్లా అధ్యక్షులు : ఎండీ. యాకూబ్ పాషా**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.10/ అక్షరం న్యూస్‌బీ రాష్ట్రంలోని మైనారిటీ విధ్యార్థుల కొరకు గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ.యాకూబ్ పాషా సోమవారం నాడు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 204 మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల్లో సుమారు 8000 మంది విద్యార్థులకు పైగా ప్రతి ఏటా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసి బయటికి వెళు తున్నారని, మైనారిటీలకు గురుకుల డిగ్రీ కళాశాలలు లేనందున అనేక మంది విద్యార్థులు గత 4 ఏండ్లుగా ఇంటర్ తర్వాత చదువులకు స్వస్తి పలుకుతున్నారన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బీసీలకు గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసి మైనారిటీ డిగ్రీ కళాశాలలను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నూతనంగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఉమ్మడి జిల్లా కు ఒక్కటైన మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చెయ్యాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మార్చి నెలలో లేఖ రాయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసినట్లైతే డ్రాప్ అవుట్స్ లను తగ్గించి, మైనారిటీ విద్యార్థులకు బంగారు భవిష్యత్ ను అందించినవారవుతారన్నారు.

# వివిధ పార్టీల నుండి యువత బిజెపిలో చేరిక

**పార్టీలో ఆహ్వానించిన డాక్టర్ రానా ప్రతాపరెడ్డి**





వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జూన్ 10 అక్షరం న్యూస్/నర్సంపేట నియోజకవర్గంలో చేరికల కార్యక్రమాన్ని నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహా రాములు అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది. చెన్నారావుపేట మండలంలోని ఖల్ నాయక్ తండా నుండి వివిధ పార్టీలకు చెందిన యువకులకు బిజెపి వరంగల్ జిల్లా నాయకులు లిడా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. బీజేపీ పార్టీలోకి ఖల్ నాయక్ తండా కి చెందిన గుగులోతు హరిచంద్ర ప్రసాద్, బానోతు రాజకుమార్, గుగులోతు సాగర్, బానోతు మహేందర్, ఆంగోతు కళ్యాణ్, జాటోతు రాజకుమార్, జాటో హేమంత్, గుగులోతు అనిల్, గుగులోతు నగేష్, గుబులోతు అంజి, బానోతు దేవేందర్, బానోతు తరుణ్, బానోతు వీరు, బానోతు నరేష్, లకావత్ తరుణ్, ధారావత్ సంతోష్, గుగులోతు రాకేష్, బానోతు నవీన్, కుర్ర అనిల్ తదితరులు పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో అత్యధికంగా ఉన్న యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. యువతకు ప్రోత్సాహం ఇస్తూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. యువతకు కూడా రాజకీయాల్లో ఎన్నో అవకాశాలు ఉంటాయని కావున యువత కూడా రాజకీయాల్లో చేరాలని చెప్పారు. ఇంకా ముందు ముందు చేరే యువతకు కూడా అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, చెన్నారావుపేట మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్ చెన్నారావుపేట మండల నాయకులు దుంకదువ్వ రంజిత్, ఎర్ర రాజు, బక్కతట్ల రవీందర్, మురహరి విజయ్ చెన్నారావుపేట మండల యువమోర్చా అధ్యక్షులు కొనుకటి నవీన్ రెడ్డిపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీకే బ్రహ్మరధం పట్టిన ప్రజలు

**తీన్మార్ మల్లన్న ఒక వ్యక్తి కాదు శక్తి డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల శ్రీనివాసరావు**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.10/ అక్షరం న్యూస్‌బీ ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరధం పట్టారని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. నల్గొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాల అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ ను కట్ చేసి, స్వీట్లు పంచి పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కాంగ్రెస్ జిందాబాద్, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, పొంగులేటి, తుమ్మల, భట్టి, రేణుక చౌదరి, రఘురాం రెడ్డి, తీన్మార్ మల్లన్న, కొత్వాల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు. చేసారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో అన్నింటిలోనూ ఘన విజయం సాధించిందని, శాసనసభ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరధం పట్టారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించనున్నదని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఐ.ఎన్.టియుసి జిల్లా నాయకులు ఎస్. ఏ. జలీల్, సీనియర్ అడ్వకేట్ అయిత గంగాధర్, కాంగ్రెస్ నాయకులు ఎస్వీ.ఆర్కే ఆచార్యులు, బాలినేని నాగేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వరరావు, కనగాల నారాయణ, చౌగాని పాపారావు, చింత నాగరాజు, వై. వెంకటేశ్వర్లు, వాసుమల్ల సుందర్ రావు, దొప్పలపూడి సురేష్, యమహా రమేష్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, నల్లమల్ల సత్యం, శనగ రామచందర్ రావు, ఎస్.కె. చాంద్ పాషా, పాబోలు నాగేశ్వరరావు, వజ్జల రాము, పులి సత్యనారాయణ, శిరసాని రమణ, సత్తార్, శాంతివర్ధన్, శ్రీలతా రెడ్డి, అరుణ రెడ్డి, చారి (బాబు), షఫి, కామాచారి, బ్రహ్మాచారి, హుస్సేన్, వీరన్న, సూర్యకిరణ్, ధర్మసోత్ ఉపేంద్ర నాయక్, నందిగామ జయరాజు, ఏలూరి రామారావు, లక్ష్మణ్, కొండలరావు, బాదర్ల జోషి, గంధం నరసింహారావు, సామా వెంకటరెడ్డి, కొత్తపల్లి రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు మంత్రులకు పరీక్షా కాలం !



హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)
ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఐదు మంత్రి పదవులు దక్కాయి. ఈ ఐదుగురు ఉమ్మడిగా తెలుగు రాష్ట్రాల సమస్యలకు మేలు జరిగేలా చూడాలి. ఎపికి చెందిన టిడిపి మంత్రులు ఎపి సమస్యలపై నిలదీసేందుకు వెనకాడక పోవచ్చు. అలాగే సమస్యలు ప్రస్తావిస్తామని, తమ పదవులను ఎపి ప్రయోజనాలకోసం వినియోగి స్తామని కేంద్రమంత్రులు రామ్మోమన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లు ప్రకటించారు. వారికి సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉంది. ఎపిని బాగుచేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వేజోన్ వంటివి వారి ఎజెండాలో ఉన్నాయి. తెలంగాణలో కూడా అలాంటి సమస్యలు పరిష్కరిం చేందుకు ఎజెండాను తయారు చేసుకునే పనిలో ఇక్కడి మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ముందుండాలి. తెలంగాణకోసం లక్షలకోట్లు ఇచ్చామని కాకమ్మకబుర్లు చెబితే ప్రజలు ఇకముందు నమ్మరు. తెలంగాణలో కూడా ఇద్దరు మంత్రులు కొంతకాలం రాజకీయాలను పక్కన పెట్టాలి. అదేపనిగా ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ఎజెండాను పక్కన పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వంతో కలసి సమస్యల కోసం పోరాడాలి. ఇక్కడ ఏ మేలు జరిగినా ప్రజలకే అన్న భావనలో ముందుకు సాగాలి. తమ రాజకీయాల కోసం ప్రజల సమస్యలను పక్కన పెట్టే ప్రయత్నాలు ఇకనుంచి నడవకుండా చూసుకోవాలి. అన్నింటికి మించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్÷-లకు ఎపి సమస్యలపై కొంత డిమాండ్ చేసే పరిస్థితి వచ్చింది. మోడీ బలం కూడా అంతంత మాత్రమే ఉంది. ఈ క్రమంలో దేశం ఎదుర్కొంటున్న ,ముఖ్యంగా ఎపి విభజన సమస్యల పై చర్చల ద్వారా సాధించాకోవాల్సింది చాలా ఉంది. ప్రధాని మోడీ కూడా గతంలోగా కాకుండా కొంత ఉదారంగా వ్యవహరించి ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి. ఇకనుంచైనా సహచరులు, మంత్రులు చెప్పే సమస్యలను పరిష్కరించే లక్ష్యం దిశగా పనిచేయాలి. రాజకీయాల్లో కూడా అప్పుడ ప్పుడు వాతావరణ సమతుల్యత కనిపిస్తుందనడానికి ఇటీవలి ఫలితాలను బేరీజు వేసుకోవచ్చు. ప్రకృతి ప్రమేయం ఇక్కడా కనిపించడం గమనించవచ్చు. తనకు తిరుగులేదనుకున్న వైకాపాను తిరుగుటపా కట్టించిన తీరు చూశాం. 151 సీట్లలో మధ్యలో ఉన్న ఐదును లాగేసుకోవడంతో ఆ పార్టీ 11కు పరిమితం అయ్యింది. తాను అంతా మంచే చేశానని, డబ్బుల పందేరం చేశానని జగన్ వగచినా..జనం నమ్మలేదు. పాలన అంటే డబ్బులు పంచే కార్యక్రమం కాదని జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. చంద్రబాబు కూడా ఇలాంటి ప్రయత్నాల జోలికి పోకుండా రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో పడాలి. అంతుకముందు తనకు తిరుగు లేదన్న బిఆర్ఎస్ అధకారం ఊడబెరికి అవతల పెట్టారు. అయినా ఇంకా ఎగిరెగిరి పడడం చూసి సహించలేని ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో ఉన్న కోరలను కూడా పీకేశారు. ఇది చాలు..వారి నిర్వాకానికి. అన్నీ తప్పులు చేసి, అప్పులు చేసి, అదే అభివృద్ధి, అదే పాలన అని చెప్పిన జగన్, కెసిఆర్‌లకు ప్రజలు గట్టిగా బుద్ది చెప్పారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఓ రకంగా ప్రకృతి న్యాయం చేసిందనే భావించాలి. ఇది అందరికీ గుణపాఠం కావాలి. అలాగే మోడీని కూడా 240 సీట్లకు పరిమితం చేశారు. ప్రజాస్వామ్యం కలిసి ఉమ్మడి నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇప్పుడు మోడీ కావచ్చు..జగన్ కావచ్చు..రేవంత్ కావచ్చు...ప్రజలను దృష్టి పెట్టుకుని నిర్ణయాలతో ముందుకు సాగాలి. దేశ రాజకీయాలకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ పరిణామాలు, ఆంధ్రప్రదేశ్ తీర్పు ఒక గొప్ప గుణపాఠం అన్నది గుర్తించాలి. మోదీ అనుకున్నట్లుగా నాలుగువందల సీట్లు సాధించివుంటే ఆయనకు పట్టపగ్గాలు ఉండేవి కావు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి విజయం సాధించినా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల పాత్ర రాష్ట్రం వరకే పరిమితమై ఉండేది. దుష్పరిపాలన అంతం అయిందని ప్రజలు భావించేవారు. రాజధాని మొదలైన అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం యధావిధిగా చంద్రబాబు కేంద్రం చుట్టూ తిరగాల్సి వచ్చేది. భేతాళ కథల్లాగా అలుపెరగకుండా చంద్రబాబు పర్యటనలకే పరిమితం అయ్యేవారు. అయితే ఇప్పుడా పరిస్థితి లేనందుకు సంతోషించాలి. ఇప్పుడున్న ఇద్దరు మంత్రులు గట్టిగా పోరాటం చేయాల్సిందే. చంద్రబాబు కూడా నాన్చివేత ధోరణిని ప్రదర్శించకుండా నిక్కచ్చిగా నిలదీయగలగాలి. అసెంబ్లీ విజయం కంటె లోక్‌సభకు తెలుగుదేశం నుంచి గెలిచిన సభ్యుల సంఖ్యకు అధిక ప్రాధాన్యం ఏర్పడిందన్న విషయం ఎప్పుడూ గుర్తించి ముందుకు సాగాలి. మోడీ కూడా తనకు సీట్లు తక్కువ ఉన్నాయనే భావంతో పనుల్లో జోరు పెంచాలి. విపక్షాలకు గౌవరం ఇవ్వాలి. పార్లమెంట్ ప్రజల సమస్యలకు వేదికగా మారాలి. మోదీకి పూర్తి మెజారిటీ వచ్చి ఉంటే, చంద్రబాబు ప్రాధాన్యం అత్యంత పరిమితంగా ఉండేది. తెలుగుదేశం బలగం మోదీ ప్రభుత్వ మనుగడకే కీలకం కావడంతో, ఇప్పుడు చంద్రబాబు ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. బీజేపీ ప్రభుత్వం దూకుడుకు ఈ రెండు పార్టీలు కళ్లెం వేస్తాయని, వేయాలని దేశంలోని వివిధ వర్గాలు కూడా ఆశిస్తున్నాయి. ఎపికి సంబంధించి గౌరవం ఇచ్చి, అభివృద్ధికి ఆసరా ఇచ్చినంత కాలం చంద్రబాబు మిత్రధర్మానికే కట్టుబడి ఉండవచ్చు. లేకుంటే ప్రత్యామ్నాయం కూడా వెంటనే ఉంది. అవతల ఇండియా కూటమి కూడా బలంగానే ఉందన్న విషయం గమనించి దేశం కోసం మోడీ నిజంగానే కష్టపడాలి. ఇంతకాలం చేసిన ప్రచారార్భాటాలు పక్కన పెట్టాలి. ఏకపక్ష పాలనకు, సంకీర్ణ భాగస్వామ్యపాలనకు తేడా ఇప్పుడు ప్రజలు కూడా గమని స్తుంటారు. ఎవరు కట్టు తప్పినా ప్రజలు చూస్తూనే ఉంటారు. ఒకే దేశం ఒకే నాయకుడు అని భ్రమిస్తే మోడీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇండియా కూటమి అప్రమత్తంగా ఉన్నంత కాలం, బీజేపీ మీద ఆ ఒత్తిడి పనిచేస్తూనే ఉంటుంది. పాలక కూటముల మధ్య పోటీ వల్ల కూడా ప్రజాప్రయోజనాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. మిత్ర పక్షాలన్నిటి నుంచి ఒత్తిడిని తప్పించుకోవడానికి బీజేపీ ఇతర మార్గాల ద్వారా తన బలాన్ని పెంచుకునే ప్రయత్నాల్లో ఉంటుంది. ఏ పార్టీని, చీల్చుదామా అని అన్వేషిస్తుంటుంది. అందువల్ల అన్ని పార్టీలు కూడా జాగ్రత్తగా ఉండాల్సిందే. ప్రధాని పదవికి కూడా మచ్చతెచ్చే విధంగా సాగిన విద్వేష ప్రచారాన్ని ఈ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు. అందువల్ల మోడీ కూడా జాగ్రత్తగా ఐదేళ్లు పాలించి మంచి పేరు తెచ్చు కోవాల్సి ఉంది. అభివృద్ధి ఎజెండగా సాగినంత కాలం ప్రజలు నిరంతరంగా అండగా ఉంటారని గుర్తించి మసలుకోవాలి. నంబర్ గేమ్ కోసం వెంపర్లాడే పనలకు కొంతకాలం విరామం ఇవ్వాలి. ప్రధాని వద్ద సమస్యలను ప్రస్తావించడంలో మంత్రులు నిర్భయంగా ముందుకు సాగాలి. ఈ విషయంలో భయంతో వెళితే సమస్యలు పరిష్కారానికి నోచుకోవని గుర్తించాలి. ముఖ్యంగా బిజెపి మంత్రులు ఇది బాగా గుర్తించాలి.

# ఓవైపు ప్రమాణ స్వీకారానికి ఏర్పాటు

•మరోవైపు మంత్రి పదవులపై జోరుగా చర్చలు
•పవన్ కళ్యాణ్‌కు నెంబర్ టూ స్థానం ఖాయం అంటూ ప్రచారం



అమరావతి,జూన్10అక్షరం న్యూస్)
ఓవైపు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చురుకుగా ఏర్పాట్లు... మరోవైపు మంత్రులుగా ఎవరెవరు ఎంతమంది అన్న చర్చ సాగుతోంది. అలాగే పవన్ కళ్యాణ్ కేబినేట్‌లో చేరితో ఆయన ప్రాధాన్యం ఎలా ఉండబోతుందన్న చర్చ కూడా సాగుతోంది. ఆయనకు ఉపముఖ్యమంత్రి తో పాటు, హోంశాఖను కేటాయించి నంబర్ టూ స్థానం కల్పిస్తారన్న ప్రచారం సాగుతోంది. ఏపీలో టిడిపి కూటమి 164 అసెంబ్లీ స్థానాల్లో చారిత్రాత్మక విజయం సాధించిన క్రమంలో ఈ నెల 12న టీడీపీ అధినేత చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు కొందరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. అనంతరం మంత్రులకు కేటాయించే శాఖలపైనా ఆయన దృష్టి పెట్టనున్నారు. ప్రమాణస్వీకారానికి ముందే దీనిపై ఓ నిర్ణయానికి రావాలని ఆయన అనుకుంటున్నట్లు తెలుస్తోంది. కాగా, కూటమిలో భాగంగా జనసేన పోటీల చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లోనూ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో మంత్రివర్గంలోకి పవన్ వెళ్తారా? లేక ఆ పార్టీ ఎమ్మెల్యేలకు అవకాశం ఇస్తారా. అనేది ఆసక్తికరంగా మారింది.అయితే, జనసేనాని పవన్ కల్యాణ్ మంత్రి వర్గంలోకి వెళ్లేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారని.. ఆయన ఏపీ ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు సముఖంగా ఉన్నారని వార్తలు వస్తున్నాయి. మంత్రివర్గంలో చేరితేనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ ప్రభుత్వంలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని జనసేన నేతలు కూడా అంగీకరిస్తున్నారు. చంద్రబాబుతో పాటే పవన్ కళ్యాన్ ప్రమాణం ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలో జనగసేన ప్రాధాన్యం ఉంటుందని చంద్రబాబు కూడా పరోక్షంగా చెబుతూనే ఉన్నారు. పవన్ చేసిన పోరాటాన్ని అభినందిస్తున్నారు. మరోవైపు 12న ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 12న ఉదయం 11.27 గంటలకు చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నేతృత్వంలోని వేదిక ఏర్పాట్లు జరుగుతున్నాయి. గన్నవరం విమానాశ్రయం ప్రధాన గేట్ నుంచి 800 మీటర్ల దూరంలో సభా ప్రాంగణం ఉంటుంది. ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, ప్రముఖుల రాకకు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ ప్రాంతాల నుంచి వేదిక వద్దకు చేరుకోడానికి ప్రత్యేకంగా రహదారులను సిద్ధం చేస్తున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార ప్రాంగణాన్ని 14 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన వేదికతో పాటు వీఐపీ, వీవీఐపీ, మరో మూడు గ్యాలరీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ కోసం సైతం ఏర్పాట్లు చేస్తున్నారు. వీవీఐపీ వాహనాల పార్కింగ్‌కు కేసరపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వెనుక స్థలం కేటాయించారు. సావరగూడెం రోడ్డులోని ఎస్ఎల్‌వీ, వీఎన్‌పురం కాలనీ మార్గంలోని ఎలైట్ విస్టా లే ఔట్, ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల ఆవరణ, ఆర్టీవో కార్యాలయ ప్రాంగణం, మేధా టవర్స్‌లో మొత్తం ఐదు చోట్ల పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు. ప్రమాణ స్వీకార సమయంలో వర్షం కురిసినా ఎలాంటి ఆటంకం లేకుండా వేదిక, సభా ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 2.5 ఎకరాల్లో ప్రధాన వేదిక, వీఐపీ గ్యాలరీ ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మిగిలిన 11.5 ఎకరాల్లో నేతలు, ప్రజలకు నాలుగు గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు. వర్షం కురిసినా ఇబ్బంది లేకుండా అల్యూమినియంతో కూడిన పటిష్ఠమైన షెడ్లను వేస్తున్నారు. సభా ప్రాంగణం వెలుపల పలు చోట్ల భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేస్తున్నారు. సభ జరిగే సమయంలో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరాకు చర్యలు చేపట్టారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఐఏఎస్‌లు హరిజవహర్‌లాల్, బాబు వీరపాండ్యన్, కన్నబాబు, హరికిరణ్‌లను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ప్రముఖుల భద్రత, వేదిక, బారికేడింగ్, బ్లాక్‌ల విభజన, పారిశుద్ధ్యం ఏర్పాట్లు, అతిథులకు వసతుల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చూడాలని సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ అధికారులకు సూచించారు. పార్కింగ్ స్థలాలు, ప్రధాన సభకు చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారులను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. వైద్య శిబిరాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను పెద్దసంఖ్యలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనే వారికి నియోజకవర్గాల వారీగా వీవీఐపీ, వీఐపీ పాస్‌లను సిద్ధం చేస్తున్నామని టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. నరేంద్రమోదీ, పలు రాష్ట్రాలముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు రానున్న నేపథ్యంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇందు కోసం విజయవాడ నగరంలోని పెద్ద హోటళ్లలోని గదులన్నింటినీ బుక్ చేసినట్లు చెప్పారు. ఈ నెల 11, 12 తేదీల కోసం ముందుగానే రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో గదులను బుక్ చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దాదాపు 10 వేల మంది పోలీసులను బందోబస్తు కోసం వినియోగిస్తున్నారు. ఉండవల్లి కరకట్ట వద్ద ఉన్న చంద్రబాబు నివాసం నుంచి గన్నవరంలోని వేదిక వరకూ 22 కిలోమీటర్ల పరిధిలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మంత్రులు ఎవరెవరన్నది ఇంకా చర్చల దశలోనే ఉంది.

## అమరావతికి మళ్లీ జీవకళ

• చెత్తా చెదారం తొలగింపు ప్రక్రియ
• రాజధాని ప్రాంతలో మళ్లీ కార్యకలాపాలు

అమరావతి,జూన్10అక్షరం న్యూస్)
: అమరావతికి మళ్లీ జీవం వచ్చింది. ఈ ప్రాంతం కళకళలాడబోతున్నది. భూములు ఇచ్చిన రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు ఇక తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఆగిపోయిన పనులను పరుగెత్తించగలరన్న విశ్వాసంలో ప్రజలు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడబోతున్న తరుణంలో రాజధాని అమరావతి కళకళలాడుతోంది. వంద పొక్లయిన్‌లు, వందల మంది కార్మికులు, రాత్రి పగలు సాగుతున్న పనులతో ఇప్పుడు అమరావతికి
పునర్వైభవం వస్తోంది. ఐదేళ్లుగా పేరుకుపోయిన చెత్తను అధికారులు తొలగిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం రెండు రోజుల్లో కొలువు దీరనుంది. ఈ లోపు అక్కడ ఉన్న పరిస్థితిపై నివేదిక ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మూడు రాజధానుల పేరుతో అమరావతి ప్రాంతాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దీంతో కంప చెట్లు పేరుకుపోయాయి. ఆ ప్రాంతమంతా అడవిని తలపించింది. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో అక్కడ మళ్లీ కార్యాచరణ మొదలయ్యాయి. సీఎస్‌గా నీరబ్‌కుమార్ పగ్గాలు చెపట్టిన తర్వాత అమరావతిలో పనులు ప్రారంభమయ్యాయి. మూడు నాలుగు రోజుల నుంచి అమరావతిలో ముళ్లకంపను తొలించే పని చేస్తున్నారు. 25 ప్రాంతాల్లో వందకుపైగా కిలోమీటర్ల పరిధిలో పనులు చేపట్టారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం నాటికి అమరావతిలో పనులు పూర్తి చేయాలన్న సంకల్పంతో అధికారులు చర్యలు చేపట్టారు. ఈ పనులను నీరబ్ కుమార్ స్వయంగా పరిశీలించారు. అమరావతిలో పనులు జరుగుతున్న ప్రాంతంలో పర్యటించిన సీఎస్ నీరబ్ కుమార్... అక్కడ అధికారులతో మాట్లాడారు. సుమారు రెండు మూడు గంటలు ఆ ప్రాంతంలో గడిపిన ఆయన.. జరుగుతున్న పనులు పరిశీలించారు. రోడ్లను కూడా పరిశీలించారు. రాజధాని కోసం శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని కూడా చూశారు. చాలా రోజుల తర్వాత ఉన్నతాధికారులు తమ ప్రాంతానికి రావడంపై రాజధాని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు ఆదేశాలతో అమరావతిలో పనులు చేపట్టారు. మొదటి దశలో పిచ్చిమొక్కులు తొలగిస్తున్నామని తర్వాత సమీక్షించి అక్కడ పనులు పురోగతిపై నివేదిక ఇస్తామన్నారు. అమరావతి ప్రాంతంలో జరిగిన చోరీలపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల కౌలు అంశంపై కూడా త్వరగానే నిర్ణయం తీసుకుంటామని చెబుతామన్నారు. మరోవైపు 12న ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబుకు అమరావతిపై సమగ్రమైన నివేదిక ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న కట్టడాల పటిష్టతపై ఆరా తీయనున్నారు. దీని కోసం ఓ కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్టు సమాచారం అందుతోంది. వీలైనంత త్వరగా కమిటీ రిపోర్టు ఇచ్చేలా చేసి రాజధాని పనులు త్వరితగతిన చేపట్టాలని భావిస్తున్నారు. ఇప్పటి వరకు వేసిన రహదారులు పూర్తిగా పాడైపోయాయి. విద్యుత్ దీపాలు వెలగడం లేదు. వాటిని పునరుద్ధరించారు. రహదారులను కూడా మరోసారి సరిచేయాలి. వీటన్నింటికి చాలా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం జరుగుతున్న పనులతో రాజధాని ప్రాంతంలో జనాల రాకపోకలు కనిపిస్తున్నాయి.

## గొర్రెల స్కామ్‌లో ఎసిబి దూకుడు

• కస్టడీలోకి మాజీ ఎండి, తలసాని ఓఎస్డీలు

హైదరాబాద్,జూన్10 అక్షరం న్యూస్) తెలంగాణలో గొర్రెల స్కామ్ దర్యాప్తులో ఏసీబీ అధికారులుదూకుడు పెంచారు. నిందితులను ఏసీబీ కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. సోమవారం మాజీ పశు సంవర్ధక శాఖ ఎండీ రాంచందర్ నాయక్, తలసాని ఓఎస్డీ కళ్యాణ్ లను కస్టడీకి తీసుకున్నారు. కాగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ మాజీ ఎండీ రామ్ చందర్ నాయక్.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్‌లను మూడు రోజులపాటు ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతించింది.దీంతో ఏసీబీ అధికారులు సోమవారం నుంచి మూడు రోజుల పాటు రామ్ చందర్ నాయక్, కళ్యాణ్‌లను కస్టడీ విచారణ చేయనున్నారు. గొర్రెల స్కామ్‌లో ఇప్పటికే 10 మందిని నిందితులుగా గుర్తించి పలువురిని అరెస్ట్ చేశారు. గొర్రెల స్కామ్‌లో మొదట రూ. 2.10 కోట్లు దారి మళ్లినట్టు గుర్తించారు. పశు సంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామ్ చందర్ నాయక్ , ఓఎస్డీ కళ్యాణ్ అరెస్ట్‌తో రూ.700 కోట్ల స్కామ్ జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. దీనికి సంబంధించి కీలక ఆధారాలు సేకరించింది. కస్టడీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాంట్రాక్టర్ మోహినూద్దిన్ పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## సెమీ రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్ష

• ప్రభుత్వ పాఠశాల్లోనే మెరుగైన విద్య
• టెన్త్‌లో 10 జిపిఎ సాధించిన విద్యార్థులతో సిఎం రేవంత్

హైదరాబాద్,జూన్10అక్షరం న్యూస్)
ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 9వ తేదీ నుంచి ప్రారంభమైన జయశంకర్ బడి బాట కార్యక్రమం.. 20వ తేదీ వరకు కొనసాగు తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని అన్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, తాను ప్రభుత్వ బడుల్లోనే చదివామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పదవ తరగతిలో 10జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో సీఎం రేవంత్ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలన్నారు. నారాయణ, చైతన్య స్కూల్స్ లో చదివితే ఫోటో దిగి నా పిల్లలని చెబుతారని.. కానీ, ప్రభుత్వ స్కూల్స్ లో చదివి రాణిస్తే నా పిల్లలని చెబుతానన్నారు. 90 శాతం ఐఏస్, ఐపీఎస్ ఐఎఫ్ఎస్ అధికారులు ప్రభుత్వ బడుల్లో చదువుకున్నవారేనని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వాహణ మహిళా సంఘాలకే ఇచ్చామన్నారు. విద్యకు కేటాయించే నిధుల్లో ఎక్కువ శాతం జీతాలకే అవుతోందన్నారు. విద్యపై చేసేది ఖర్చు కాదని.. అది, పెట్టుబడని చెప్పారు. విద్యపై నిరంతరం పర్యవేక్షించేందుకు ఓ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు సీఎం. గత పాలనలో ప్రభుత్వ బడులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని... విద్యార్థులు లేరనే నేపంతో బడులను మూసేశారని తెలిపారు. ప్రైవేటు స్కూల్స్ కు పంపిస్తే.. అప్పుల పాలవుతారని చెప్పారు. గ్రామాల్లో స్కూల్స్ పై నిర్లక్ష్యం వహిస్తే.. భవిష్యత్ లో తీవ్ర నష్టం జరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు.

## 5కోట్ల భూమికి ఉద్యోగుల ఎసరు

• ప్రైవేట్ వ్యక్తులకు పట్టాలు చేసిన ఘనుల
• పోలీసులకు ఫిర్యాదుతో వెలుగులోకి ఘటన

హైదరాబాద్,జూన్10(అక్షరం న్యూస్) మణికొండ పోకలవాడలో భారీ భూదందా వెలుగలోకి వచ్చింది. ధరణి పోర్టల్?లో గోల్మాల్ చేసి కోట్లు విలువ చేసే ల్యాండ్ ను కబ్జా చేశారు. కలెక్టర్లు ఎలక్షన్ హడావిడిలో ఉండగా ధరణిలో పాస్ బుక్కులు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇద్దరు కలెక్టర్లు సంతకాలతో పాస్ బుక్కులు జారీ అయ్యాయి. 5 ఎకరాలు ల్యాండ్ కోసం 3 కోట్లు డీల్ చేశారు. ఉద్యోగులు కొంత డబ్బు తీసుకున్న తర్వాత కలెక్టర్ల సంతకాలతో పాస్ బుక్కులు జారీ అయ్యాయి. బ్లాక్ లిస్టులో ఉన్న ల్యాండ్ కు పాసు బుక్కులు జారీ కావడంతో ఎమ్మార్వో కంగుతున్నారు. దీనిపై పోలీసులకు ఎమ్మార్వో ఫిర్యాదు చేయడంతో ఈ దందా వెలుగులోకి వచ్చింది. ఇద్దరు ధరణి ఉద్యోగులతో పాటు మరో 8 మందిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అంతేకాకుండా ల్యాండ్ ను తమ పేరుపై రిజిస్టర్ చేసుకున్న ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉన్నతాధికారుల పాత్రపై సైబరాబాద్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

## భారత బ్యాటర్లపై గవాస్కర్ ఆగ్రహం!

హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)

టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించింది. పసికూన ఐర్లాండ్‌ను చిత్తుగా ఓడించిన రోహిత్ సేన.. చిరకాల ప్రత్యర్థి పాక్‌పై మాత్రం తృటిలో ఓటమి నుంచి బయటపడింది. బౌలర్లకు సహకరించే న్యూయార్క్ పిచ్‌పై తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. లక్ష్య ఛేదనలో పాక్ 113/7 స్కోరుకే పరిమితమైంది. భారత్ విజయం సాధించినప్పటికీ.. బ్యాటర్ల బ్యాటింగ్ తీరు అందరినీ నిరాశపర్చింది. ఈ నేపథ్యంలో టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. మరీ ఇంత నిర్లక్ష్యంగా ఆడుతారా? అని మండిపడ్డాడు. 'పాకిస్థాన్‌పై భారత బ్యాటర్ల ప్రదర్శన నన్ను తీవ్ర నిరాశకు గురి చేసింది. షాట్ల ఎంపికలో చాలా నిర్లక్ష్యం వహించారు. మ్యాచ్‌ను మనోళ్లు తేలిగ్గా తీసుకున్నట్లు అనిపించింది. ప్రతి బంతిని సులువుగా కొట్టేస్తామన్న అహంభావంతో ఆడారు. ఇన్నింగ్స్ తొలి బంతి నుంచే దూకుడుగా ఆడేద్దామని అనుకున్నట్లుంది. ఇది ఐర్లాండ్ బౌలింగ్ ఎటాక్ కాదు. ఏదో చిన్న టీమ్ బౌలింగ్ చేసినట్లు భారత బ్యాటర్లు భావించారు. ఇక్కడ ఐర్లాండ్ జట్టును అగౌరవపరచాలని నేను అనలేదు. పాకిస్తాన్ వంటి అనుభవం కలిగిన బౌలింగ్ యూనిట్‌ను ఎదుర్కొనేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఆడాలి. ఇంకా ఓ ఓవర్ మిగిలి ఉండగానే.. భారత్ ఆలౌట్ కావడం బాధపెట్టే అంశం. చివరి ఓవర్లో మరో 5-6 పరుగులు చేస్తే.. ప్రత్యర్థిపై ఇంకా ఒత్తిడి పెరిగేది' అని సునీల్ గవాస్కర్ అన్నాడు.

## సూపర్-8కు అర్హత సాధించకుండానే ఒమన్ ఇంటిదారి




హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)

యూఎస్ఏ, వెస్టిండీస్ వేదికలుగా రసవత్తరంగా సాగుతున్న ఐసీసీ మెన్స్ టీ20 ప్రపంచకప్ 2024లో మొదటి వికెట్ పడింది. మెగా టోర్నీ గ్రూప్-బి నుంచి పసికూన ఒమన్ నిష్క్రమించింది. ఆదివారం (జూన్ 9) స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓడిపోవడంతో.. ఒమన్ అధికారికంగా ప్రపంచకప్ నుంచి వైదొలిగింది. దాంతో మెగా టోర్నీ నుంచి నిష్క్రమించిన మొదటి జట్టుగా ఒమన్ నిలిచింది. టీ20 ప్రపంచకప్ 2024లో ఇప్పటివరకు ఒమన్ మూడు మ్యాచ్‌లు ఆడగా.. మూడింటిలోనూ ఓడింది. నమీబియా, ఆస్ట్రేలియా, స్కాట్లాండ్‌లపై ఒమన్ ఓడింది. దాంతో ఒమన్ సూపర్-8కు అర్హత సాధించకుండానే ఇంటిదారి పట్టింది. ఇక నామమాత్రమైన చివరి మ్యాచ్ జూన్ 13న ఇంగ్లండ్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచినా, ఓడినా ఒమన్ టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. న్యూజీలాండ్, పాకిస్తాన్, ఇంగ్లండ్, శ్రీలంకలు కూడా గ్రూప్ స్టేజ్ దాడటం కష్టంగానే ఉంది. ఆదివారం ఆంటిగ్వా వేదికగా ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఒమన్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. ప్రతిక్ అథవాలే (54) అర్ధ సెంచరీ చేశాడు. లక్ష్య ఛేదనలో స్కాట్లాండ్ 13.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. బ్రాండెన్ మెక్‌ముల్లెన్ (61 నాటౌట్), జార్జ్ మున్సే (41) చెలరేగారు.

## మా టీమ్ ఓటమికి ప్రధాన కారణం ఇమాద్ వసీమ్

**పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సలీమ్ మాలిక్**

హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)

టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్ మరో ఓటమిని చవిచూసింది. పసికూన అమెరికాపై ఓడిన పాక్.. తాజాగా టీమిండియా చేతుల్లోనూ పరాభవం ఎదుర్కొంది. భారత్ నిర్దేశించిన 120 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో పాక్ (113/7) విఫలమైంది. తమ జట్టు ఓటమికి భారత అద్భుతమైన బౌలింగ్‌తో పాటు పాక్ బ్యాటర్ల తప్పిదాలే కారణమని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సలీమ్ మాలిక్ పేర్కొన్నాడు. ఇమాద్ వసీమ్ ఇన్నింగ్స్ గమనిస్తే.. అతడు ఉద్దేశపూర్వకంగానే బంతులు వృథా చేసినట్లు అనిపించిందని ఆరోపించాడు. పాకిస్తాన్ ఇన్నింగ్స్‌లో మొత్తం 120 బంతుల్లో 59 బంతులు డాట్స్‌లే ఉండడం గమనార్హం. కీలక సమయంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇమాద్.. 23 బంతులు ఎదుర్కొని కేవలం 15 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో ఇమాద్ వల్లే లక్ష్య ఛేదన మరింత సంక్లిష్టంగా మారిందని సలీమ్ మాలిక్ విమర్శించాడు. 'ఓసారి ఇమాద్ వసీమ్ ఇన్నింగ్స్‌ను గమనించండి. చివర్లో దూకుడుగా ఆడాల్సి ఉన్నా.. ఆడలేదు. బంతులను బాగా వృథా చేశాడు. దీంతో లక్ష్య ఛేదన కష్టంగా మారిపోయింది. ఒకవేళ ఇమాద్ కొన్ని పరుగులు చేసి ఉంటే.. పాక్ గెలిచేందుకు అవకాశం ఉండేది' అని ఓ టీవీ కార్యక్రమంలో సలీమ్ అన్నాడు. ఇదే చర్చలో పాల్గొన్న పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది కూడా ఓటమిపై స్పందించాడు. 'పాక్ డ్రెస్సింగ్ రూమ్‌లో మంచి వాతావరణం ఉన్నట్లు లేదు. కెప్టెన్ బాబర్ ఆజామ్‌తో ఆటగాళ్లకు సమస్యలు ఉన్నాయేమో. జట్టులోని ప్రతి ఒక్కరికి కెప్టెన్ మద్దతుగా నిలవాలి. జట్టును నాశనం చేయాలన్నా లేదా మంచి టీమ్‌గా మార్చాలన్నా సారథికే సాధ్యం. ఈ టోర్నీ ముగిసిన తర్వాత దీనిపై వివరంగా మాట్లాడతా. ఇప్పుడు మాట్లాడితే నేను షహీన్ అఫ్రిదికి మద్దతుగా మాట్లాడుతున్నా అంటారు. అతడు నా అల్లుడు కాబట్టే.. బంధుప్రీతి చూపానని అనేవారు లేకపోలేదు' అని అఫ్రిది తెలిపాడు.

## ఓమన్‌పై స్కాట్లాండ్ ఘన విజయం..

హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)

టీ20 ప్రపంచకప్ 2024లో పసికూన స్కాట్లాండ్ తమ జోరును కొనసాగిస్తోంది. వరుసగా రెండో మ్యాచ్‌లో విజయం సాధించింది. ఆదివారం అర్ధరాత్రి జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన స్కాట్లాండ్ 7 వికెట్ల తేడాతో ఓమన్‌ను ఓడించింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఓమన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 150 పరుగులు చేసింది. ఆ జట్టు ఓపెనర్ ప్రతీక్ అథవాలే(40 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీతో రాణించగా.. అయాన్ ఖాన్(39 బంతుల్లో 4 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సఫ్యాన్ షరీఫ్(2/40) రెండు వికెట్లు తీయగా.. మార్క్ వాట్, బ్రాడ్ వీల్, క్రిస్ సోలే, క్రిస్ గ్రేవ్స్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన స్కాట్లాండ్ 13.1 ఓవర్లలోనే 3 వికెట్లకు 153 పరుగులు చేసింది.

# శివమ్ దూబేపై వేటుపడనుందా?




హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)

టీ20 ప్రపంచకప్ 2024లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గ్రూప్-ఏలో భాగంగా బుధవారం న్యూయార్క్‌లోని నాసౌ కౌంటీ స్టేడియం వేదికగా ఆతిథ్య అమెరికా తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది.

ఐర్లాండ్, పాకిస్థాన్‌పై విజయం సాధించిన టీమిండియా రెట్టించిన ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతుండగా.. యూఎస్ఏ కూడా పాకిస్థాన్, కెనడాను ఓడించి మరో సంచలన విజయాన్ని నమోదు చేయాలనే పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టు గ్రూప్-ఏ నుంచి అధికారికంగా సూపర్-8కు అర్హత సాధించనుంది. వర్షం కారణంగా రద్దయితే మాత్రం పాకిస్థాన్ సూపర్ 8 చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఒకే కాంబినేషన్‌తో బరిలోకి దిగిన టీమిండియా.. అమెరికాతో పోరులో తుది జట్టులో ఒక మార్పు చేసే అవకాశం ఉంది. స్పెషలిస్ట్ బ్యాటర్‌గా సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్‌లో ఒకరికి అవకాశం ఇవ్వనుంది. దాని కోసం పాకిస్థాన్‌తో దారుణంగా విఫలమైన శివమ్ దూబేపై వేటు వేయనుంది. అతను రెండు మ్యాచ్‌ల్లో అటు బ్యాట్, ఇటు బంతితో రాణించిందేం లేదు. శివమ్ దూబేతో రోహిత్ ఒక్క ఓవర్ కూడా వేయించలేదు. ఈ క్రమంలోనే అతన్ని పక్కనపెట్టి స్పెషలిస్ట్ బ్యాటర్లు అయిన యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌ల్లో ఒకరిని తుది జట్టులోకి తీసుకోవాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది. యశస్వి జైస్వాల్ ఆడేందుకే ఎక్కువ అవకాశం ఉంది. ఓపెనర్‌గా విరాట్ కోహ్లీ 1, 4 దారుణంగా విఫలమవడంతో అతన్ని ఫస్ట్ డౌన్‌లో ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఈ క్రమంలోనే యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్‌గా ఆడించిన విరాట్ కోహ్లీ మూడో స్థానంలో బ్యాటింగ్ చేయించాలనుకుంటోంది. పవర్ ప్లేలో దూకుడుగా ఆడే సామర్థ్యం యశస్వి జైస్వాల్‌కు ఉంది. పేస్ త్రయం జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్ అదరగొడుతుండగా..ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌లు దుమ్మురేపుతున్నారు. కానీ మరో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఇప్పటి వరకు వికెట్ల ఖాతా తెరవలేదు. అయితే అతని స్థానానికి ఇప్పుడే వచ్చిన ముప్పు ఏం లేదు. స్పెషలిస్ట్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్‌లకు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది. భారత తుది జట్టు(అంచనా), అమెరికా:

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్(కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్

# రోహిత్ భారత్‌ను విజయం దిశగా నడిపించాడు: పాంటింగ్

హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం రికీ పాంటింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మ అద్భుత కెప్టెన్సీతోనే పాకిస్థాన్‌పై టీమిండియా విజయం సాధించిందని చెప్పాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 6 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(31 బంతుల్లో 6 ఫోర్లతో 42), అక్షర్ పటేల్(18 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 20) మినహా అంతా విఫలమయ్యారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 113 పరుగులు చేసి ఓటమిపాలైంది. మహమ్మద్ రిజ్వాన్(44 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 31) మినహా అంతా విఫలమయ్యారు. జస్‌ప్రీత్ బుమ్రా(3/14) మూడు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. బౌలింగ్‌లో నిప్పులు చెరిగిన బుమ్రా కారణంగానే టీమిండియా విజయం సాధించిందని పలువురు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. అయితే రికీ పాంటింగ్ మాత్రం.. రోహిత్ శర్మ అద్భుత కెప్టెన్సీతోనే 120 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా డిఫెండ్ చేయగలిగిందని తెలిపాడు. తన ఐపీఎల్ అనుభవంతోనే రోహిత్ ఈ మ్యాచ్‌లో భారత్‌ను విజయం దిశగా నడిపించాడని చెప్పాడు. ముఖ్యంగా బౌలర్లను ఉపయోగించుకునే విషయంలో ఐపీఎల్ అనుభవం అక్కరకు వచ్చిందని చెప్పాడు. జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు హార్దిక్ పాండ్యా,



అక్షర్ పటేల్ అసాధారణ ప్రదర్శన కూడా టీమిండియా విజయానికి కారణమయ్యాయని రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. ఐసీసీ వెబ్‌సైట్‌తో మాట్లాడుతూ పాంటింగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'రోహిత్ శర్మ అనుభవం కలిగిన కెప్టెన్. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో రోహిత్ కెప్టెన్సీ అద్భుతంగా ఉంది. జట్టులోని బౌలర్లను సమర్థవంతంగా వాడుకున్నాడు. ప్రతీ బౌలర్‌తో తన వ్యూహాలను పకడ్బందీగా అమలు చేశాడు. వాస్తవానికి ప్రస్తుతం ఉన్న భారత బౌలర్లలో చాలా మంది ఐపీఎల్‌లో అతని కెప్టెన్సీలో ఆడివారే. దాంతో వారిని ఎప్పుడు బౌలింగ్ తీసుకురావాలి? అనే అవగాహన రోహిత్‌కు ఉంది. అయితే కెప్టెన్ వ్యూహం మాత్రమే రచించగలడు. బౌలర్లే దాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. హార్దిక్ పాండ్యా మాత్రం అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ముఖ్యంగా బంతితో సత్తా చాటాడు. అలాగే పేసర్లు రాణించిన వికెట్‌పై స్పిన్నర్ అక్షర్ పటేల్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. పాకిస్థాన్ స్పిన్నర్లు ఇబ్బంది పడిన వికెట్‌పై అక్షర్ పటేల్ ఓ బిగ్ వికెట్ తీసాడు. పాకిస్థాన్ బ్యాటింగ్ సమయంలో పిచ్ పూర్తిగా మారిపోయింది. సూర్యడు రావడంతో వికెట్ పొడిగా మారింది. అయినా భారత బౌలర్లు పరిస్థితులకు తగ్గట్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. 'అని పాంటింగ్ చెప్పుకొచ్చాడు.

## టీ20ల్లో జస్ప్రీత్ బుమ్రా అరుదైన రికార్డు!

హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అరుదైన రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన మూడో భారత బౌలర్‌గా నిలిచాడు. టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్‌పై మూడు వికెట్స్ పడగొట్టిన బుమ్రా.. ఈ రికార్డును నెలకొల్పాడు. టీ20ల్లో ఇప్పటివరకు బుమ్రా 64 మ్యాచ్‌ల్లో 79 వికెట్లు తీశాడు. ఈ క్రమంలో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను అధిగమించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యాలు చెరో 76 వికెట్లు తీసి సమంగా ఉన్నారు. పాక్‌పై బుమ్రా 3 వికెట్స్ తీయగా.. హార్దిక్ 2 వికెట్లు పడగొట్టాడు. టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ ఉన్నాడు. యూజీ 80 మ్యాచ్‌ల్లో 96 వికెట్స్ పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన రికార్డు న్యూజీలాండ్ సీనియర్ పేసర్ టిమ్ సౌథీ పేరుపై ఉంది. అతడు 123 మ్యాచ్‌ల్లో 157 వికెట్స్ తీశాడు. టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్‌ను భారత్ ఓడించడంలో జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. మూడు వికెట్లు తీసి.. పాక్‌ను దెబ్బ కొట్టాడు. పొదుపైన బౌలింగ్‌తో పాక్ బ్యాటర్లను ఓ ఆటాడుకున్నాడు. తన కోటా 4 ఓవర్లలో 14 రన్స్ ఇచ్చి 3 వికెట్స్ పడగొట్టాడు. సంచలన బౌలింగ్‌తో ఆకట్టుకున్న బుమ్రాను 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు వరించింది.



# బాలకృష్ణ, బోయపాటి కాంబినేషన్

**బాలయ్య జన్మదినం సందర్భంగా స్పెషల్**

హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)
ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్స్‌కు ప్రత్యేక అభిమానులుంటారు. అలాంటి వాటిలో ఒకటి బాలకృష్ణ– బోయపాటిల కాంబో. వీళ్లిద్దరి సినిమా వస్తుందంటే మాస్ ప్రేక్షకులకు పండగే. గతంలో వీళ్లిద్దరు కలిసి చేసిన 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు నాలుగోసారి ఈ మాస్ కాంబో రిపీట్ కానుంది.బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో ఆయనకు విషెస్ వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బోయపాటితో సినిమాను అధికారికంగా ప్రకటించారు. 14రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట దీని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి బాలయ్య కూతురు తేజస్విని కూడా నిర్మాతగా వ్యవహరించడం గమనార్హం. 2021లో ప్రేక్షకుల ముందుకొచ్చిన 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌ల జాబితాలో చేరింది. దీనికి సీక్వెల్ ఉంటుందని బోయపాటి గతంలో చెప్పిన విషయం తెలిసిందే. 'అఖండ'నా లేదంటే కొత్త సినిమానా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇటీవల ఈ సీక్వెల్ గురించి బోయపాటి మాట్లాడుతూ.. ఎన్నికల హడావిడి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని తెలిపారు. ఇప్పుడు ఎన్నికల హడావిడంతా అయిపోయింది కాబట్టి దీని గురించే ప్రకటన చేశారా అని సినీ ప్రియులు భావిస్తున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తోన్న సంగతి తెలిసిందే. నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా గ్లింప్స్‌ను విడుదల చేసి విషెస్ చెప్పింది. అందులో బాలయ్య మాస్ లుక్‌లో ఉన్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.






## చంద్రబాబుకు విషెస్ చెప్పిన సుధీర్ బాబు

హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)
నారా చంద్రబాబు నాయుడును మహేష్ బాబు బావమరిది, నటుడు సుధీర్ బాబు కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ బాబు బావ, గుంటూరు మాజీ పార్లమెంటు సభ్యుడు గల్లా జయదేవ్ తన తోడల్లుడు అయిన సుధీర్ బాబుని తీసుకొని చంద్రబాబు దగ్గరికి వెళ్లి అతన్ని పరిచయం చేసినట్టుగా తెలుస్తోంది. ఈనేపథ్యంలో చంద్రబాబు సుధీర్ బాబుని భుజం తట్టి సరదాగా నవ్వుతూ కొన్ని నిముషాలు మాట్లాడారు. గల్లా జయదేవ్ తెలుగుదేశం పార్టీ తరపున గుంటూరు నియోజకవర్గం నుండి గత ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు, కానీ మొన్న జరిగిన ఎన్నికల్లో మాత్రం అతడు నిలుచోలేదు. రాజకీయాల నుండి కొంత కాలంపాటు విరామం తీసుకుంటున్నట్టుగా అయన ప్రకటించిన సంగతి తెలిసిందే. తాను పోటీ చెయ్యకపోయినా, తెలుగు దేశం పార్టీ సభ్యుడిగా చంద్రబాబుకి సన్నిహితంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు తన తోడల్లుడు సుధీర్ బాబు ని చంద్రబాబుకి పరిచయం చేశారు గల్లా జయదేవ్. ఈ సందర్భంగా సుబ్రమణ్య స్వామి విగ్రహాన్ని చంద్రబాబుకి బహుకరించారు సుధీర్ బాబు. తన రాబోయే చిత్రం 'హరోం హర' లో సుధీర్ బాబు సుబ్రహ్మణ్యం పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ట్రైలర్ కూడా ఈమధ్యనే విడుదలైంది, ఆసక్తికరంగా కూడా వుంది. ఈ సినిమా ఈనెల 14న విడుదలవుతోంది.

## అమరావతి చేరుకున్న చంద్రబాబు



**ఇక మంత్రివర్గ కూర్పుపై కసరత్తు**

అమరావతి,జూన్10 అక్షరం న్యూస్)
తెదేపా (అధినేత చంద్రబాబు అమరావతి చేరుకున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రివర్గం ప్రమాణస్వీకారం నేపథ్యంలో దిల్లీ వెళ్లిన ఆయన.. నేరుగా గన్నవరం ఎయిర్‌పోర్టుకు వచ్చారు. అక్కడి నుంచి ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు. బుధవారం సీఎంగా ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు మంత్రివర్గ కూర్పుపై చంద్రబాబు కసరత్తు ముమ్మరం చేయనున్నారు. జిల్లాలవారీగా ఎవరెవరికి అవకాశం కల్పించాల నేదానిపై ముఖ్యనేతలతో ఆయన చర్చించనున్నారు. అనుభవం, వివిధ సామాజికవర్గాలకు ప్రాధాన్యం తదితర అంశాల ఆధారంగా ఎవరెవరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే దానిపై ఓ నిర్ణయానికి రానున్నారు. మంగళవారం నాటికి దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరే సమయం ఆసన్నమైంది. ఈ నెల 12న కేసరపల్లి వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అలాగే తన మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు కల్పించాలన్న దానిపైనా చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. పవన్ కళ్యాణ్ పదవి, శాఖలపై ఇటీవల ఓ క్లారిటీ వచ్చినట్టు తెలుస్తోంది. దీనిపై టీడీపీ వర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. ఒకవైపు చేతిలో పలు సినిమాలు.. మరోవైపు ప్రజలకు ఇచ్చిన హామీలతో.. పవన్ కళ్యాణ్ కొత్తగా కొలువుదీరే మంత్రివర్గంలో చేరుతారా అన్నది కూడా అనుమానంగా ఉంది. మరోవైపు పవన్ కళ్యాణ్‌కు దాదాపుగా డిప్యూటీ సీఎం పదవి ఖరారైనట్టు టీడీపీ రాజకీయ వర్గాల్లో ఓ టాక్ నడుస్తోంది. అలాగే పవన్ కళ్యాణ్‌కు కీలకమైన శాఖలు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించినట్టు తెలుస్తోంది. గతంలో ఇరువురు నేతలిద్దరూ పదేపదే సార్లు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని.. అలాగే వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థలు, పంచాయితీలకు సరిగ్గా నిధులు కూడా కేటాయించలేదని పేర్కొన్నారు. దీంతో హోంశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు పవన్ కళ్యాణ్‌కి ఇచ్చే ఛాన్స్ ఉన్నట్టు టీడీపీ, జనసేన వర్గాల్లో టాక్ నడుస్తోంది. అయితే దీనిపై మరో రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన ఏపీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అద్భుత విజయాన్ని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. అసెంబ్లీ స్థానాల విషయానికొస్తే.. టీడీపీ 135, బీజేపీ 8, జనసేన 21 గెలుచుకున్నాయి. ఇక ఎంపీ స్థానాల్లో టీడీపీ 16, బీజేపీ 3, జనసేన 2 గెలిచాయి. అటు వైసీపీ 11 అసెంబ్లీ స్థానాలు, 4 లోక్‌సభ స్థానాల్లో గెలుపొందింది.

## మోడీ ప్రమాణం రోజే ఉగ్రదాడి

**మరోమారు ఉగ్రవాదుల కవ్వింపు చర్యలు**

**రంగంలోకి దిగిన ఎన్ఐఎ**

న్యూఢిల్లీ,జూన్10(అక్షరం న్యూస్)
యాత్రికులే లక్ష్యంగా జమ్మూ కశ్మీర్‌లో పర్యాటక బస్సుపై ఉగ్రవాదులు దాడి జరిపిన క్రమంలో ఎన్ఐఎ రంగంఓలకి దిగింది. కొత్త ప్రభుత్వం కోలువు దీరిన వేళ పాక్ ఉగ్రవాదులు మరోమారు కవ్వింపు చర్యలకు దిగారు. ఈ దారుణానికి పాల్పడింది తామేనంటూ పాకిస్థాన్ లష్కరే తొయిబాకు చెందిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించుకుంది. అంతేకాకుండా ఇటువంటి మరిన్ని దాడులకు పాల్పడతామని హెచ్చరించింది. ప్రధానమంత్రిగా మూడోసారి మోదీ ప్రమాణ స్వీకారం చేసే రోజే ఈ దాడి జరగడం గమనార్హం. శివఖోరి ఆలయం నుంచి కట్రాలోని మాతా వైష్ణోదేవీ ఆలయానికి వెళ్తోన్న బస్సుపై ఉగ్రవాదులు ఆదివారం మెరుపుదాడి చేశారు. డ్రైవర్‌కు బు÷–లలెట్ తాకడంతో వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 9 మంది మరణించగా.. 33 మంది గాయపడ్డారు. డ్రైవర్‌తో సహా కండక్టర్ కూడా మరణించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రాణాలతో బయటపడిన బాధితులు ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. ముఖాలకు మాస్కులు పెట్టుకొని ఉన్న ఆరు లేదా ఏడుగురు ఉగ్రవాదులు బస్సుపై కాల్పులకు తెగబడ్డారు. తొలుత అన్ని వైపులా కాల్పులు జరిపిన ముష్కరులు.. బస్సు లోయలో పడగానే అటుగా వచ్చి మళ్లీ కాల్పులు కొనసాగించారు. ఆ సమయంలో తాము చనిపోయినట్లు నమ్మించేందుకు మౌనంగా ఉండిపోయాం. ఎలాగైనా ఇంటికి తిరిగి వెళ్లడమే ముఖ్యమని అనుకున్నాం. ఓ పది, పదిహేను నిమిషాల తర్వాత స్థానికులు, పోలీసులు వచ్చి మమ్మల్ని కాపాడారు' అని ప్రాణాలతో బయటపడిన పలువురు బాధితులు మీడియాకు వెల్లడించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు ఈ దాడులకు పాల్పడినట్లు పేర్కొన్న నేపథ్యంలో రంగంలోకి దిగిన ఎన్ఐఏ.. స్థానిక పోలీసులతో కలిసి దర్యాప్తు మొదలుపెట్టినట్లు సమాచారం. మరోవైపు హంతకుల వేట కోసం ఆర్మీ, సీఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు కలిసి కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. డ్రోన్లతోనూ పరిసర ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. రియాసీ, ఉధంపుర్, పూంచ్, రాజౌరీ ప్రాంతాల్లోనే ఈ ఉగ్రమూకలు తలదాచుకున్నట్లు భావిస్తున్నారు.

## నార్నె నితిన్ శ్రీ శ్రీ శ్రీ రాజావారు



హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)
శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై తీస ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్ , సంపద హీరో హీరోయిన్లుగా శతమానంభవతి వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించిన సతీష్ వేగేశ్నదర్శకత్వంలో ప్రముఖ నిర్మాత చింతపల్లి రామారావు నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ శ్రీ శ్రీ శ్రీ రాజావారు. అన్ని కమర్షియల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యూ సర్టిఫికెట్ పొందటంతో పాటు, సెన్సార్ సభ్యుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ.. ఈ చిత్రంలో అన్ని కమర్షియల్ అంశాలు ఉన్నాయన్నారు. అలాగే మా దర్శకుడు సతీష్ వేగేశ్న మంచి అభిరుచి ఉన్న డైరెక్టర్‌గా పేరుందని.. ఆయన ఈ చిత్రాన్ని రూపొందించిన విధానం ప్రతి ఒక్కరిని ఎంటర్ టైన్ చేస్తుందని అన్నారు. అలాగే మా సినిమా ఇటీవలే సెన్సార్ సభ్యుల ప్రశంసలతో జ ం సర్టిఫికెట్ పొందడం సంతోషంగా ఉందని.. చిత్రాన్ని త్వరలో విడుదల చేస్తామని అన్నారు. నార్నే నితిన్, సంపద, రావు రమేష్, నరేష్, రఘు కుంచె, ప్రవీణ్, రచ్చ రవి, సరయు, రమ్య, ప్రియ మాచిరాజు, భద్రం, ఆనంద్, జబర్దస్త్ నాగి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: కైలాష్ మీనన్, కెమెరా: దాము నర్రావుల, ఎడిటర్: మధు, పాటలు: శ్రీమణి, పబ్లిసిటీ డిజైనర్: ఈశ్వర్, పి అర్ ఓ:బి.
వీరబాబు, సమర్పణ: రంగాపురం రాఘవేంద్ర, మురళీ కృష్ణ చింతలపాటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:అఊ. ÷ఎ. శర్మ, రాజీవ్ కుమార్, నిర్మాతలు: చింతపల్లి రామారావు, ఎమ్.సుబ్బారెడ్డి, కథ,స్క్రీన్ ప్లే దర్శకత్వం: సతీష్ వేగేశ్న

## అమెరికాలో విజయ్ సందడి




హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)
టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ అమెరికాలో సందడి చేశారు. ఈ యంగ్ హీరోకు అంతర్జాతీయ స్థాయిలో అభిమానులున్న సంగతి తెలిసిందే. అమెరికన్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్నారు. విజయ్ ను చూసిన అక్కడి అభిమానులు సెల్ఫీల కోసం ఎగబడ్డారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'అమెరికా లో విజయ్ క్రేజ్' అంటూ నెటిజన్లు వాటిని షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం విజయ్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే 'ఫ్యామిలీ స్టార్'తో పలకరించిన ఆయన త్వరలోనే మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఓ చిత్రం తెరకెక్కుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రానున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో విజయ్ (÷ఎతితీజా ఆ।ల।సజీనీనిటజీ) గూఢచారి పాత్రలో కనిపించనున్నాడు. అలాగే రవికిరణ్ కోలా డైరెక్షన్‌లో ఓ పాన్ ఇండియా సినిమా చేస్తున్నారు. వీటితో పాటు రాహుల్ సంకృత్యాన్‌తో ఓ భారీ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. 1854 నుంచి 1873 మధ్య సాగిన కథగా ఇది రానుంది.

## ఫిల్మ్ సిటీతో అనుబంధం చెప్పలేనిది

**రామోజీని తలచుకున్న నటుడు విజయ్ సేతుపతి**

హైదరాబాద్,జూన్ 10 అక్షరం న్యూస్)



ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు ఇక లేరన్న వార్త విని ఎంతో బాధపడినట్లు హీరో విజయ్ సేతుపతి తెలిపారు. తన తాజా చిత్రం 'మహారాజ' ప్రమోషన్‌లో భాగంగా హైదరాబాద్ వచ్చిన ఆయన.. రామోజీ ఫిల్మ్‌సిటీతో తనకు ఎంతో అనుబంధముందని చెప్పారు. 'హైదరాబాద్‌తో కంటే రామోజీ ఫిల్మ్‌సిటీతోనే నాకు జ్ఞాపకాలు ఉన్నాయి. 2005లో ధనుష్ సినిమా కోసం తొలిసారి ఫిల్మ్‌సిటీకి వెళ్లాను. అది చూశాక ఒక్క వ్యక్తి ఇంత సాధించగలడా అనిపించింది. సినిమాకు సంబంధించి ఏం కావాలో అవన్నీ ఫిల్మ్‌సిటీలో కనిపించడం చూసి ఆశ్చర్యపోయాను. ఎన్నో సంవత్సరాలుగా ఎంతోమంది దర్శకులు మంచి సినిమాలు తీస్తున్నారంటే అందులోని సదుపాయాలే కారణం. రామోజీరావు విజన్‌కు ఫిల్మ్‌సిటీనే నిదర్శనం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా' అని తెలిపారు. 'రామోజీరావు సినీ పరిశ్రమకు గొప్ప సేవలందించారు. అక్షరానికి కొత్త శక్తినిచ్చారు. తెలుగు సినిమా ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని రామోజీ ఫిల్మ్‌సిటీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దారు. ఆయన (ఖీజీపనీతీతి ఖీజీనీ) మరణం సినీ పరిశ్రమకు తీరని లోటు' అని నిర్మాత ఎన్వీ ప్రసాద్ అన్నారు.

## భూమి హక్కులను కల్పించండి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 10:** భూకబ్జాదారుల నుండి తమను కాపాడాలని కోరుతూ సాగు రైతులు అందోళనకు దిగిన సంఘటన మండలంలోని రామన్నగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సాగు రైతులు వాకిటి వెంకటన్న, గున్నాల సోమయ్య, వాకిటి నర్సయ్య మాట్లాడుతూ మండలంలోని కోడూరు రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబరు 181లో గల 10.30 ఎకరాల వ్యవసాయ భూమిని 13 కుటుంబాలకు చెందిన మా తాతలు, తండ్రులు సుమారు 70 సంవత్సరాల క్రితమే కోడూరు గ్రామానికి చెందిన గడ్డం నర్సింహా రెడ్డి వద్ద కొనుగోలు చేశారని, అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ భూములను వే ము సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని అన్నారు. ఇటీవల కొందరు భూకబ్జాదారులు ఎలాంటి ఆధారాలు లేకుంగా తాము గడ్డం నర్సింహ్మా రెడ్డి వారసులమంటూ క్షేత్ర స్థాయిలోకి వచ్చి మమ్ములను భయభ్రాంతులకు గురి చేసు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో నెలకొన్న పరిస్థితులను పరిశీలించి మా కుటుంబాలు 70 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న మాకే అట్టి భూములపై హక్కులు కల్పించి భూకబదారుల నుండి మమ్ములను కాపాడి అదుకోవాలని సాగు రైతులు కోరుతున్నారు.

## గరికపాడు హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం/ తల్లాడ జూన్ 10 (అక్షరంన్యూస్):** వైరా మండలం గారికపాడు హై స్కూల్లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా సంబరాలు చేసుకున్నారు. మనుషులు విడి మూడు దశాబ్దాలు గడిచినా ఆత్మీయ సమ్మేళన వేదిక స్నేహితులను మళ్ళీ కలిపింది. ఒకరిని ఒకరు ఎంతో సంతోషంగా పలకరించుకున్నారు. ఎవరికి వారు ఏ రంగంలో స్థిరపడ్డది పరిచయ కార్యక్రమాలు చేపట్టారు. కుటుంబంలో పిల్లలు ఏ రంగంలో స్థిరపడుతున్నారు. పిల్లలు గురించి వివరాలు వెల్లడించారు. ఎన్నెన్నో జ్ఞాపకాలు మరెన్నో సంతోషాలు ఎన్నెన్నో సరదాలు చేసిన చిలిపి పనులు కలబడిన కలహాలు వాదనలు తగాదాలు స్నేహంలో షరా మామూలే. మరిచిపోని ఎన్నెన్నో తీపి గుర్తులు వీటన్నిటిని ఆత్మీయ సమ్మేళన వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ స్నేహితులం విడిపోయి మూడు దశాబ్దాలు గడిచి మళ్లీ ఇప్పుడు ఆత్మీయ సమ్మేళనంతో కలవడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఎవరికివారు వేరువేరు రంగాల్లో స్థిరపడి ఒక్కొక్కరు ఒక్కో ప్రాంతంలో వారి కుటుంబ జీవనం సాగిస్తూ ఉన్న సమయంలో మళ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కలయికతో ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కలయికతో మళ్లీ చదువుకున్న రోజులు గుర్తుకువచ్చాయని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కలయిక ఎంతో సంతోషాన్ని కలిగించింది అని ఆనందం వ్యక్తం చేశారు.

## రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

**- రీజనల్ డైరెక్టర్ కు కాంగ్రెస్ నేత**



**జ్యోతి నగర్ జూన్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సింగరేణి ,ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, తో పాటు టి జెన్కో లాంటి భారీ పరిశ్రమలు కలిగి ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు కార్మిక కుటుంబాలకు 24 గంటల పాటు వైద్య సౌకర్యాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ కార్మిక నాయకుడు అహమ్మద్ బాబా కోరారు. ఈ మేరకు హైదరాబాదులో ఈఎస్ఐ డైరెక్టర్ జి గాగ్దే కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు, ఎన్టిపిసిలో గల ఈఎస్ఐ డిస్పెన్సరీ కార్మికులకు పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలు అందించలేకపోతున్నారని అన్నారు, రామగుండం పారిశ్రామిక ప్రాంతం తో పాటు కరీంనగర్ , ఆదిలాబాద్ జిల్లాలతో పాటు భూపాల్ పల్లి జిల్లా పరిధిలోని సుమారు లక్షల 50 వేల మంది కార్మిక కుటుంబాలకు వైద్య సేవలు అందించేందుకు ఎన్ టి పి సి లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు, ఈ మేరకు ఈఎస్ఐ రీజనల్ డైరెక్టర్ జి గాగ్దే రామగుండంలో 100 పడకల ఆసుపత్రికి మార్చ్ 2024న టెండర్ జరిగిందని త్వరలోనే ఆసుపత్రి ఏర్పాటు జరుగుతుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు, సిర్పూర్ కాగజ్ నగర్ లో నిరుపయోగంగా ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి ని కూడా రామగుండంకు తరలించి కార్మిక కుటుంబాలకు పూర్తి స్తాయి వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి ఆయనను కోరినట్లు తెలిపారు .

## తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిపించిన సందర్భంగా వైరా శివాలయంలో ప్రత్యేక పూజలు



**ఖమ్మం/వైరా జూన్ 10 (అక్షరంన్యూస్):** ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖమ్మం నల్గొండ వరంగల్ తీన్మార్ మల్లన్న గెలుపొందిన సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉన్న శివాలయం వద్ద తీన్మార్ మల్లన్న పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించిన తీన్మార్ మల్లన్న ప్రియ శిష్యుడు కాకాటి వినోద్ కుమార్. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుగా ప్రజల కోసం పోరాడిన వ్యక్తి కుటుంబ పాలనను అంతం కొరకు జైలుకు వెళ్లిన వ్యక్తి నిత్యం నిరుద్యోగుల సమస్యలపై గలమెత్తిన తీన్మార్ మల్లన్న కి ప్రజలు ఎమ్మెల్సీగా పట్టం కట్టారని వారి పేర్కొన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సమస్యలపై చట్టసభలో గలమెత్తి ప్రజల సమస్యలు నెరవేర్చటం తీన్మార్ మల్లన్న కె సాధ్యమని వారు పేర్కొన్నారు.

# వైరా రిజర్వాయర్ ఆయకట్టు కాలువలు సత్వరమే మరమ్మతులు చేయాలి






**- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఆఫీస్ వద్ద ధర్నా, డిఇ శ్రీనివాసరావు కి వినతి..**

**ఖమ్మం/వైరా జూన్ 10 (అక్షరంన్యూస్):** వైరా మండలం లో వైరా రిజర్వాయర్ ఆయకట్టు మరియు సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న కాలువలు సత్వరమే మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం, రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైరా ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించి ఇరిగేషన్ డిఇ శ్రీనివాసరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాలువలు మరియు పంట కాలువలు నీరు ప్రవహించే పరిస్థితి లేదని ప్రతి సంవత్సరం రైతులు తమ పంటను కాపాడుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చింది అన్నారు,.

వైరా రిజర్వాయర్ పూర్తి స్థాయిలో నిండిన తర్వాత కాలువలు మరమ్మతు చేసేదాన్ని కంటే వర్షాలు కురవక ముందు ప్రధాన కాలువలు లో పేరుకుపోయిన మట్టి, ఇతర వ్యర్థాలు తొలిగించటము ఈజీ గా ఉంటుంది అని అన్నారు, వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పథకం అమలు రద్దు కావడంతో పంట కాలువలు ఉపాధి హామీ పథకంలో భాగంగా బాగు చేసే అవకాశం లేకుండా పోయింది అని అవసరమైన మేరకు నిధులు కేటాయింపు చేసి సాగర్ ఆయకట్టు, వైరా రిజర్వాయర్ ఆయకట్టు కాలువలు సత్వరమే బాగు చేయాలి అని డిమాండ్ చేశారు, డిఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ పై అధికారులు తో మాట్లాడి కాలువలు సత్వరమే బాగు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు బెజవాడ వీరభద్రం, మాడపాటి మల్లిఖార్జున్, పల్లె బోయిన కృష్ణ,బాజ్జోజ్ రమణ, పారుపల్లి శ్రీనాథ్,సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం, పాసంగులపాటి చలపతిరావు రైతులు పాల్గొన్నారు.

# నేత్రదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి..

**- నేత్రదాత సంస్మరణ సభ**

**- కుటుంబ సభ్యులకు అభినందన పత్రం**

**జ్యోతి నగర్ జూన్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో వడదెబ్బతో మృతి చెందిన ఈదునూరి కిషోర్, నేత్రాలను ఇటీవల కుటుంబ సభ్యులు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో సోమవారం నేత్రదాత కిషోర్ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ నిర్వహించి, నేత్ర, అవయవ, దేహాదానంపై అవగాహన కల్పించారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యులు, రామగుండం నగరపాలక సంస్థ తొలి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు తదితరులు నేత్రదాత కుటుంబాన్ని అభినందించారు. ప్రతి ఒక్కరూ అపోహాలు వీడి, నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. సదాశయ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన లభించిందన్నారు. అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులకు అతిధుల చేతుల మీదుగా సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాన్ని అందజేశారు. అనంతరం నేత్రదాత కిషోర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ



కార్యక్రమంలో కార్పొరేటర్ రమణారెడ్డి, అడ్వకేట్ పూర్మ శ్రీనివాస్, నాయకులు ఈదునూరి పర్వతాలుతోపాటు నేత్రదాత తల్లిదండ్రులు ఉమ్మయ్య-శంకరమ్మ, సోదరులు అశోక్, కిరణ్, సోదరి లలిత, బావ కొంకటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో 100 పడకల ఆసుపత్రి కొరకు స్థలం పరిశీలన





**- వంద పడకల ఆసుపత్రిని కె.వి సీఎం కళాశాల భవనంలో వైద్య సేవలు ప్రారంభిస్తాం**

**- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**ఖమ్మం/వైరా జూన్ 10 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు గాను అభివృద్ధి కార్యక్రమాలకు స్థల సేకరణ కొరకు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. తద్వారా వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నర్సింగ్ కాలేజ్, పారామెడికల్, డిగ్రీ కాలేజ్, ఇంటర్నేషనల్ స్కూల్స్, నిర్మాణం కొరకు భూసేకరణ చేస్తున్నాం ద్వారా వైరా నియోజకవర్గ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయి.. కాబట్టి త్వరితగతనం వీటి పనులను ప్రారంభిస్తామని పూర్తిగా నిర్మాణం అయిపోయాక ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట్ నర్సిరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, పాటేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, బోళ్ళ గంగారావు, సూర్యదేవర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫాసిస్ట్ వ్యవస్థను రూపొందించాలనుకుంటే బంగపాటు తప్పదు

**- రైతు ,కార్మిక వ్యతిరేక విధానాల వల్లనే మోడీ అనుకున్న సీట్లు సాధించలేదు..**

**- న్యూ డెమోక్రసీ రాష్ట్ర నేత జెవి చలపతిరావు**

**జ్యోతి నగర్ జూన్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బిజెపి ఎన్ డి ఏ కూటమికి ఆశించిన ఫలితాలు రాలేదని కార్మిక రైతు వ్యతిరేక విధానాల వల్లనే మోడీ అనుకున్న సీట్లు సాధించలేదని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు జే వి చలపతిరావు అన్నారు. సోమవారం రామగుండం ఎన్టిపిసి ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బి జె పి గతంలో కంటే 63 సీట్లు కోల్పోయిందని అన్నారు. ప్రధానమంత్రి మోడీ దేశంలో ప్రజా పాలన కాకుండా ఫాసిస్టు వ్యవస్థను ఏర్పరిచే విధంగా వ్యవహరించడం వల్లనే ఎన్ డి ఏ కూటమి అనుకున్న సీట్లు సాధించలేదని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో వ్యవసాయ రంగం నిరుద్యోగం ధరల పెరుగుదల లాంటివి ఎన్నికలపై ప్రభావం చూపాయని అన్నారు రైతు పోరాటాలు కార్మిక చట్టాల సవరణ ఇలాంటి వాటిపై ప్రజా ఉద్యమాలు కొనసాగిన పట్టించుకోకపోవడం వల్లనే ఎన్నికల్లో మోడీ కి అనుకున్న మెజారిటీ రాలేదని గుర్తు చేశారు. అంతేకాక ఉత్తర ప్రదేశ్ రాజస్థాన్ లోని కొన్ని ప్రాంతాల్లో బిజెపి పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు ఆర్ఎస్ఎస్




బిజెపి లు కలిసి ప్రాంతీయ పార్టీలను వారి రాష్ట్రాలలో ప్రజా పోరాటాలను అణిచివేస్తుందని అన్నారు ఉత్తరప్రదేశ్లో యోగి ఆదిత్యనాథ్ అమలు చేసిన బుల్డోజర్ రాజ్యం ప్రజల్లో విరక్తి కలిగించిందని అన్నారు , రాబోయే కాలంలో బలమైన ప్రజా ఉద్యమాలే చేపడితేనే పార్టీలకు మొనగాడ ఉంటుందని అన్నారు , ఎన్డీఏ కూటమి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా ఏకపక్షంగా వివరిస్తే ఇంకా పతనానికి దారితీస్తుందని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న, జిల్లా కార్యదర్శి చిలుక శంకర్ ఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంగం అధ్యక్షులుగా ఆకుల సంధ్య ఏకగ్రీవ ఎన్నిక

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 10 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఆకుల సంధ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని సత్య సాయి మందిరంలో సిరిసిల్ల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశము ఏర్పాటు చేసి ఈ సమావేశములో నూతన కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా ఆకుల సంధ్య గౌరవ అధ్యక్షులుగా బియ్యం కార్ శ్రీనివాస్, చీకోటి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా జవ్వాజి అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి భోగ రాజయ్య, సహాయ కార్యదర్శి అంబాటి శ్రీనివాస్, కోశాధికారి తడిగొండ లత, కార్యవర్గ సభ్యులు ఎండి ఖాదర్, మిట్టపల్లి రమేష్, వెల్ది గణేష్, గవ్వల పెల్లి సుజాత, సుల్తాన్ మహమ్మద్ ఎన్నుకున్నారు.

ఈ సందర్భముగా బియ్యం కార్ శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులకు కలుగుతున్న ఇబ్బందులు మరియు సమస్యలపై చర్చించి అందరము కలసి కట్టుగా పరిష్కరించు కోవాలని ముఖ్యముగా దివ్యాంగుల రైల్వే పాసుల పై ప్రభుత్వ డాక్టర్ల సంతకాలు లేని వారికి డాక్టర్ల సంతకాల కై సంప్రదించాలని అన్నారు.



# “ఉద్యమకారుల అభ్యున్నతికి ప్రభుత్వం చేయాల్సింది చాలా ఉంది”

**- ఉద్యమకారులకు ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి**
**- తెలంగాణ తొలి దశ ఉద్యమకారులను ఘనంగా సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకులు : నయీమ్ ఖురేషి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.10/ అక్షరం న్యూస్ :** ఉద్యమకారుల అభ్యున్నతికి ప్రభుత్వం చేయాల్సింది చాలా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. తెలంగాణ తొలి దశ ఉద్యమకారులను రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి స్థానిక ఉర్దూఘర్ లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం 1969 లో తెలంగాణ ఉద్యమానికి బీజం వేసి, ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నడిపిన ఆనాటి తెలంగాణ ఉద్యమకారులను గౌరవించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, వారిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఉద్యమకారుల అభ్యున్నతికి ప్రభుత్వం చేయాల్సింది చాలా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యమకారులకు నెలకు 5,000 పెన్షన్, ఆరోగ్యశ్రీ కార్డు, ఆర్టీసీ బస్సు పాస్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఉద్యమకారులు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కారిక్రమంలో ఉద్యమకారుల అధ్యక్షులు శ్రావణ బోయిన నర్సయ్య, సెక్రటరీ వాలీబాబా, అడ్వకేట్ రజాక్, పాషా, ఉర్దూ ఘర్ సెక్రటరీ మహమ్మద్ షరీఫ్, ట్రెజరర్ ముఖిత్ జావిద్ సాటే, సైద్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ మృతికి నామ నాగేశ్వరరావు సంతాపం





**ఖమ్మం/ తల్లాడ జూన్ 10 (అక్షరంన్యూస్):** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బాబాయ్ పుచ్చకాయల నారాయణ ఇటీవల నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో మృతి చెందగా , సోమవారం గ్రామంలో జరిగిన దశ దిన కర్మ కార్యక్రమంలో నామ పాల్గొని, నారాయణ చిత్ర పటానికి పూల మాల వేసి, సంతాపం తెలిపి, నివాలర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని ప్రార్ధిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య , మరికంటి వేణు బాబు, బాణాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

**- కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయక ముందే పేపర్ లీకేజీలా...**
**- లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి:ఏఐఎస్ఎఫ్**
**ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటకాల రామకృష్ణ**



**ఖమ్మం/ తల్లాడ జూన్ 10 (అక్షరంన్యూస్):** దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఖమ్మం సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం గిరి ప్రసాద్ భవన్ నుండి బైపాస్ రోడ్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది.దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని అన్నారు. లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి. ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు నాగుల మేర, శివ నాయక్, వంశీ, హరికృష్ణ ,బాలాజీ. శిరీష, మౌనిక ,గౌతమి ,శైలజ, పావని, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- సహకార సంఘం నూతన గోదాం షాపింగ్ కాంప్లెక్స్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి..**



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 10 (అక్షరం న్యూస్):** మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి గ్రామంలోని విశాల సహకార పరపతి సంఘానికి సంబంధించి నూతన కార్యాలయ భవనం, విక్రయశాల, గోదాముల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని సొసైటీ సిబ్బంది సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కవ్వంపల్లితో పాటు ముఖ్య అతిథిగా హాజరవ్వాల్సిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అనివార్య కారణాల వల్ల రాలేకపోవడంతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ.....కరీంనగర్ సింగిల్ విండో అధ్యక్షుడిగా తన రాజకీయ ప్రస్తానం మొదలైందని, మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్న సందర్భంలో దుద్దెనపల్లి సొసైటీకి అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించానని, ప్రస్తుతం క్రిబ్కో డైరెక్టర్ గా ఉన్నానని భవిష్యత్తులో సంఘం ద్వారా సహకారాలు అందించి రైతులకు అండగా ఉంటానని, దుద్దెనపల్లి సొసైటీ జిల్లాలోనే రైతాంగానికి అండగా ఉండి పెద్దదిక్కుగా నిలిచిందని అభినందించారు.ఈ సందర్భంగా అందరి తరుపున ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ...... జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా సహకార సంఘానికి సంబంధించి భవనాల స్థలం పోతుండడంతో ప్రభుత్వం ద్వారా సంఘానికి రావాల్సిన ధర రాలేదని సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో స్పందించి జిల్లా కలెక్టర్ తో చర్చలు జరిపి స్థలానికి ఎక్కువ డబ్బులు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు.దుద్దెనపల్లి సహకార సంఘం జిల్లాలోనే పేరొందిన సహకార సంఘం అని ఈ సంఘం దినదిన అభివృద్ధి చెందాలని కోరారు. దేశంలో రైతులు వర్షాలతో వడ్లు తడిసి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విదేశాలలోని వ్యవసాయంలో ఇటువంటి ఇబ్బందులు ఉండవని ప్రత్యేక అధికారులతో విదేశాలలోని పంటల పై పరిశోధన జరిపి అక్కడ వాడే పద్ధతులను ఇక్కడ కూడా వాడే విధంగా ప్రభుత్వం తరపున రైతులకు సహాయం అందించే విధంగా కృషి చేస్తానని, పంట అధిక దిగుబడి అయ్యే గ్రామాలలో ఒక మాడల్ ఐకేపీని ఏర్పాటు చేసి రైతులకు అన్ని విధాల ఉపయోగపడే విధంగా ప్రణాళికలను తాను సిద్ధం చేశానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే రైతు ప్రభుత్వం అని వర్షాకాలంలో రైతులకు 500 బోనస్ తప్పకుండా ఇస్తామని అంతేకాక తక్కువ ధరలకే ఎరువులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని వచ్చే పంటకు రైతుబంధు రూ.15000 చేస్తామని చెప్పారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే బాగుండేది అని కానీ బిజెపి ప్రభుత్వం రైతులను ఒక మాయలో పడేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేర్చి రైతులకు ఇబ్బందులను తొలగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అనభేరి రాదాకిషన్ రావు, ఉపాధ్యక్షుడు కర్క అనంతరెడ్డి, సభ్యులు కనకం సుజాత, మ్యాదరి మల్లేశం ,అవుదరి విజయ పెంచాల రాజయ్య, చిరుతల యాదగిరి, కర్క చంద్రశేఖర్ రెడ్డి, గుంటి మల్లేశం,పాశం సమ్మయ్య, చెన్నాడి నరసింహ రెడ్డి, అన్నాడి జలపతి రెడ్డి, కార్యదర్శి గుండా రామయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానకొండూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**కరీంనగర్/సైదాపూర్,జూన్10(అక్షరం న్యూస్):** వె.సైదాపూర్ మండల కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణ,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మానకొండూర్ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్,పార్టీ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్,మిట్టపల్లి కిష్టయ్య, సారబుడ్ల రాజిరెడ్డి ల ఆధ్వర్యంలో మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు,ఆరోగ్య ప్రదాత,జిల్లా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు,అభిమానులు, పాల్గొన్నారు.

## పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి ఐదు డయాలసిస్ యూనిట్లు ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

**- తన విజ్ఞప్తిపై స్పందించిన సంబంధిత శాఖకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే**
**- ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు ప్రేత్యేక ద్రుష్టి ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.10/ అక్షరం న్యూస్ :** కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషి ఫలించింది, నియోజకవర్గ పరిధిలోని రెండో ప్రధాన పట్టణమైన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి డయాలసిస్ యూనిట్లు మంజూరి చేయాలని సంబంధిత శాఖ మంత్రికి, శాఖ రాష్ట్ర అధికారులపై వత్తిడి చేసిన ఫలితంగా ఐదు యూనిట్లతో కూడిన డయాలసిస్ కేంద్రాన్ని మంజూరి చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఐదు డయాలసిస్ మిషన్స్ మాత్రమే అందుబాటులో ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండటంతో, గుర్తించిన ఎమ్మెల్యే కూనంనేని గత మర్చి నెలలో లేఖ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం స్పందించి పాల్వంచ ఆస్పత్రికి ఐదు మిషన్లు మంజూరి చేసింది. త్వరలో వీటి ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. ఒక్కో రోగికి ఒక్కసారి డయాలసిస్ నిర్వహిస్తే రూ.30 వేల నుంచి రూ.50వేల వరకు ప్రైవేటు ఆస్పత్రిలో వెచ్చించాల్సిన పరిస్థితిని అధిగమించి ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సేవలు అందుబాటులోకి రావడంతో నిరుపేదలైన డయాలసిస్ రోగులకు ఊరట లభించినట్లైది. తన విజ్ఞప్తి, లేఖలపై స్పందించి ఐదు మిషన్లు మంజూరు చేయడంపట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర స్థాయి అధికారులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆస్పత్రికి మరో ఐదు యూనిట్లు మంజూరి కోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు, త్వరలో అదనపు యూనిట్లు మంజూరు అవుతాయని తెలిపారు. పేదవర్గాలకు వైద్య సేవలందిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు ప్రేత్యేక ద్రుష్టి సారించినట్లు కూనంనేని తెలిపారు.

## సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**- సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్**



**ఖమ్మం/వైరా జూన్ 10 (అక్షరంన్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పార్టీ వైరా పట్టణ సభ్యులకు జూన్ 11,12 తేదీలలో స్థానిక పార్టీ కార్యాలయం బోడెపూడి వెంకటేశ్వరరావు భవనంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కోరారు. ఈ రాజకీయ శిక్షణా తరగతుల్లో నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, చలమల విఠల్, బోడపట్ల రవీందర్ క్లాసులు బోధిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు. కావున పార్టీ సభ్యులందరూ సకాలంలో రాజకీయ శిక్షణా తరగతులకు హాజరు కావాలని కోరారు.

## చొప్పదండి పట్టణంలో ప్రమాదంగా మారిన సెంట్రల్ లైటింగ్ నిర్మాణం

**-డివైడర్ నిర్మించి రోడ్డు విస్తరణ చేయకపోవడంతో ప్రమాదం లకి నిలయం గా సెంట్రల్ లైంటింగ్**



**చొప్పదండి /కరీంనగర్, జూన్ 10 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి పట్టణం లో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణం ప్రమాదం లకు నిలయం గా మారిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్, జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చొప్పదండి పట్టణం లోని సెంటర్ లైట్టింగ్ తో కొద్ది రోజులుగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, చొప్పదండి పట్టణంలో సెంటర్ లైటింగ్ రోడ్డు వెడల్పు కార్యక్రమంలో మట్టి అలానే ఉండడం వలన ప్రయాణికుల కళ్ళల్లో దుమ్ము ధూళి, ఒక పెద్ద వెహికల్ వస్తే పక్కకు గుంతలతో కూడిన రోడ్డు ఉండడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పుడు అసలే వర్షాకాలం సీజన్ కాబట్టి ప్రమాదములు జరిగే విధంగా ఉందని వారు అన్నారు. కాంట్రాక్టర్లు వెంటనే పనులు చేయగలరని, పనులు మొదలు పెట్టి, సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పూర్తి చేయని పక్షం లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేస్తామని డిమాండ్ చేశారు.

## వర్షం కోసం దేవతలకు జలాభిషేకం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 10:** పల్లెలు పచ్చని పంటలతో కళకళలాడటం కోసం సమృద్ధిగా వర్షాలు కురువాలని కోరుతూ మండలంలోని శ్రీమన్నారయణపురం గ్రామానికి చెందిన మహిళలు సోమవారం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. అనం తరం కప్పతల్లి ఆట ఆడి దేవతలకు మొక్కులు సమర్పించి విరివిగా వర్షాలు పడాలని దేవతలను వేడుకున్నారు. కప్పతల్లి ఆటలో మహిళలతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609